

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 84 | ది.29-5-2025 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## బీ.ఆర్.ఎస్. పై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**కడప, మే 28 (వార్తాప్రభ) :** తనకు తెలుగు రాష్ట్రాలు రెండు కళ్లని రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. కడపలో జరుగుతున్న మహానాడులో తెలంగాణపై ప్రస్తావించారు. నదుల అనుసంధానం తో తెలంగాణకూ లాభమేనని చెప్పారు. అక్కడ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పై తాను ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదన్నారు. అయితే ఆ అంశంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని, అందులో నిజం లేదని వ్యాఖ్యానించారు. బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టం జరగదన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో తన పాత్ర చాలా కీలకమని గుర్తు చేశారు. నదీ జలాల వినియోగంలో ఆంధ్రప్రదేశ్ చివరి రాష్ట్రమని, రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చే లక్ష్యంగా పని చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## "రెరా" ఫిర్యాదులను సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలి

- రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ పరిధిలోకి అన్ని లేఅవుట్లను, నిర్మాణాలను తీసుకురావాలి
- సెమీకండక్టర్ ఎకో సిస్టమ్ ను పెంచుతూ పారదర్శకతో కూడిన మంచి పాలన అందజేయాలి
- జాతీయ ప్రాజక్టులను సత్వరమే పూర్తిచేసే అంశంపై సి.ఎస్.లు చొరవచూపాలి
- జాతీయ ప్రాజక్టుల పురోగతిని వి.సి. ద్వారా సమీక్షించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ





**అమరావతి,మే 28 (వార్తాప్రభ) :** రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ కి అందే ఫిర్యాదులను అన్నింటినీ ఫిర్యాదుదారులు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించి, వారి నుండి సంతృప్తి లేఖను తీసుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదేశించారు. కొనుగోలు దారులకు ఎటు వంటి అన్యాయం జరుగకుండా అన్ని లేఅవుట్లను, నిర్మాణాలను "రెరా" పరిధిలోకి తీసుకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బుధవారం అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బుధవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి పలు జాతీరు ప్రాజక్టుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని మాట్లాడుతూ రెరా చట్టాన్ని పటిష్టంగా అమలు పర్చాలని, అది రెగ్యులేటరీ అథారిటీ మాత్రమే కాదని, రియల్ ఎస్టేట్ కార్యకలాపాలను ప్రమోట్ చేసే సంస్థ అని కూడా అనే విషయాన్ని గుర్తించాలన్నారు. అన్ని రాష్ట్రాల్లో సెమీకండక్టర్ ఎకో సిస్టమ్ ను పెంచుతూ పారదర్శకతో కూడిన మంచి పాలన ప్రజలకు అందజేయాలన్నారు. ఉత్తర ప్రదేశ్, బీహార్, ఝూర?ండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల కు సంబందించిన వారణాసి %-% రాంచీ %-% కొల్కొటా జాతీయ రహదారి ఎన్.హెచ్.-319బి పురోగతిపై ప్రధాని సమీక్షిస్తూ జాతీయ ప్రాజెక్టులను సత్వరమే అమలు పర్చే అంశంపై అన్ని రాష్ట్రాల సి.ఎస్.లు ప్రత్యేక చొరవ చూపాలని, లేకుంటే ప్రాజక్టుల నిర్మాణ వ్యయం పెరిగిపోతుందనే విషయాన్ని సి.ఎస్.లు అందరూ గుర్తించాలన్నారు. మహి బన్స్వరా రాజస్థాన్ అటామిక్ పవర్ ప్రాజక్టు పురోగతపై సమీక్షిస్తూ ప్రాజక్టు నిర్మాణంలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. దేశ వ్యాప్తంగా వందకు పైగా న్యూక్లియర్ పవర్ ప్రాజెక్టులను నిర్మి ంచాలనే లక్ష్యంతో ఉన్నామని, ఈ లక్ష్యాన్ని సాదించేందకు వీటి నిర్మాణంపై ఐ.టి.ఐ.ల్లో కూడా కోర్సులను ప్రవేశపెట్టనున్నామన్నారు. ఒడిస్సాకు చెందిన ఇంటిగ్రేటెడ్ ఆనందపూర్ బ్యారేజ్ ప్రాజెక్టు పురోగతిని సమీక్షిస్తూ ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో దేశ ప్రధాని నరేంద్ర మోడీతో పాటు ఆయా శాఖలు, ప్రాజెక్టులకు చెందిన ఉన్నతాధికారులు డిల్లీ నుండి పాల్గొనగా, రాష్ట్ర నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సి.ఎస్. ఎం.టి.కృష్ణబాబు, రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, ఐ.టి.ఇ. అండ్ సి శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత జీవితాల్లో వెలుగులు నిండాలి.. రాష్ట్ర జిడిపి పెరగాలి

- పర్యవేక్షణకు మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించండి
- జూన్ 2 న సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్రవ్యాప్తంగా సాంక్షన్ లెటర్ ల పంపిణీ
- రాజీవ్ యువ వికాసం అమలుపై కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్, మే 28 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని లక్షలాదిమంది యువత శక్తి సామర్థ్యాలపై అపార విశ్వాసంతో ప్రభుత్వం వేల కోట్ల పెట్టుబడి సాయం చేస్తుంది, ఈ సహాయంతో యువత జీవితాల్లో వెలుగులు నిండాలి అదే సందర్భంలో రాష్ట్ర జిడిపి సైతం పెరిగేందుకు అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం సాయంత్రం మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి రాజీవ్ యువ వికాసం అమలు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కలెక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు. గత పది సంవత్సరాల కాలంలో కార్పొరేషన్ల ద్వారా మొక్కుబడిగా కార్యక్రమాలు నిర్వహించారు. కానీ ప్రజా ప్రభుత్వం మనసుపెట్టి రూపొందించిన రాజీవ్ యువ వికాసం గతానికి చాలా భిన్నంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. మొత్తం ఎనిమిది వేల కోట్ల పెట్టుబడితో ఐదు లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తున్నాము. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున మానవ వనరుల వినియోగం జరుగుతుంది, వ్యాపార కార్యకలాపాలు విస్తృతంగా జరుగుతాయి తద్వారా రాష్ట్ర జిడిపి పెద్ద ఎత్తున పెరిగే అవకాశం ఉంది కాబట్టి యావత్ యంత్రాంగం ఈ పథకాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను కోరారు. ఆర్థిక సహాయం అందించాం, పని పూర్తయింది అని కాకుండా లబ్ధి పొందిన యువత లాభాలు ఆర్జిస్తున్నారా ?లేదా? ఎవరికైనా ఎక్కడైనా చిన్నచిన్న ఇబ్బందులతో వ్యాపారం నిర్వహించలేకపోతే అధికారులు జోక్యం చేసుకొని వారి వ్యాపారాలను పునరుద్ధరించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. IKP ల్లో సపోర్టు సిస్టం చక్కగా కొనసాగుతుంది అదే తరహాలో రాజీవ్ యువ వికాసం ద్వారా లబ్ధి పొందిన వారిని నిరంతరం పర్యవేక్షించేందుకు, అవసరమైన సహాయం చేసేందుకు మండల స్థాయిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని డిప్యూటీ సీఎం సూచించారు. మొదటి సంవత్సరం ఈ పథకాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని భవిష్యత్తులో మరింతగా విస్తరించుకుందామని అధికారులకు సూచించారు. కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల పాటు యువత ఆశలు అడి ఆశలుగా మిగిలిపోయాయి, వారి జీవితాల్లో భరోసా కల్పించాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను మరియు క్యాబినెట్ సహచరుడు అయిన మంత్రి పొన్నం ప్రభాకర్, నాడు ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా ఉన్న రామకృష్ణారావు సుదీర్ఘ ఆలోచనలు చేసి రాజీవ్ యువ వికాసం పథకానికి రూపకల్పన చేశామని డిప్యూటీ సీఎం వివరించారు.

## టీడీపీ మహానాడులో విరాళాల వెల్లువ..

### తొలి రోజు రూ. 22.53 కోట్లు... ఆయన ఒక్కరే రూ. 5 కోట్లు...



**కడప, మే 28 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుక కడపలో జరుగుతున్న సంగతి తెలిసిందే. మహానాడు సందర్భంగా విరాళాలు అందించాల్సిందిగా టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుకు పార్టీ నేతల నుంచి భారీ స్పందన వచ్చింది.మహానాడులో తొలిరోజైన మంగళవారం (మార్చి 27) ఒక్కరోజే రూ. 22.53 కోట్ల విరాళాలు అందాయని చంద్రబాబు ప్రకటించారు. చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ మహానాడు వేడుకకు ఖర్చు పార్టీ సభ్యులే పెట్టుకుంటారని తెలిపారు. కొంత డబ్బులు ఉండే నాయకులు, కార్యకర్తలు విరాళాలు అందజేస్తే,అది పార్టీ ఖర్చులకే కా కుండా, పార్టీ కార్యకర్తల సంక్షేమానికి కూడా పనికి వస్తుందని తెలిపారు. భవిష్యత్తులో పార్టీని నడపాల్సింది కార్యకర్తలేనని అన్నారు. పార్టీ తరపున సేకరించిన విరాళాలు పార్టీ కోసమే కాకుండా, పేదలు సంక్షేమం కోసం కూడా ఖర్చు చేస్తామని చెప్పారు. విరాళాలను తెలుగుదేశం బ్యాంకు ఖాతా నంబరుకు పంపాలని కోరారు. దాతలు ఆన్‌లైన్‌లోనూ విరాళాలు పంపవచ్చని సూచించారు.మంగళవారం సాయంత్రం తొలి రోజు వచ్చిన విరాళాల జాబితాను చంద్రబాబు నాయుడు చదివి వినిపించారు. దాతలు మంచి కార్యక్రమానికి విరాళాలు అందజేస్తే... వారికి దేవుడు మరింతగా డబ్బులు వచ్చేలా చేస్తాడని అన్నారు. ఇక, ఈ విరాళాలలో టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రూ. 5 కోట్లు ఇచ్చారు. ప్రముఖ సినీ నిర్మాత నాగవంశీ కూడా టీడీపీ పార్టీ ఫండ్‌కు రూ. 25 లక్షల విరాళం అందజేశారు,మంత్రి నారాయణ - రూ. 1 కోటి, టీజీ భరత్ - రూ. 1 కోటి,సానా సతీష్ - రూ. 1 . 16 కోట్లు, గొట్టిపాటి రవికుమార్ - రూ. 1 కోటి, భాష్యం రామకృష్ణ - రూ. 1 కోటి, పయ్యావుల కేశవ్ - రూ. 1 కోటి, బీసీ జనార్ధన్ రెడ్డి - రూ. 1 కోటి, ఆనం రామనారాయణ రెడ్డి - రూ. 1 కోటి,కోలుసు పార్థసారథి - రూ. 1 కోటి, కొల్లు రవీంద్ర - రూ. 1 కోటి,మాగుంట శ్రీనివాసులు రెడ్డి - రూ. 1.5 కోట్లు, పయ్యావుల కేశవ్ - రూ. 1 కోటి,గంగా ప్రసాద్ - రూ. 50 లక్షలు,కొండపల్లి శ్రీనివాస్ - రూ. 40 లక్షలు,ప్రత్తిపాటి పుల్లారావు - రూ. 25 లక్షలు, జీవీ ఆంజనేయులు - రూ. 25 లక్షలుగ్గ నాగవంశీ (సితార ఎంటర్‌టైన్‌మెంట్స్) - రూ. 25 లక్షలు,శ్రీనివాస్ చిన్ని- రూ. 25 లక్షలు,రాజ్ గోపాల్ (ఎస్ఆర్‌సీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) - రూ. 50 లక్షలు, లక్ష్మీ వెంకటేశ్వర మెటల్ ఇండస్ట్రీస్ - రూ. 50 లక్షలు, దామచర్ల జనార్ధన్ - రూ. 25 లక్షలు, వేమన సతీష్ - రూ. 25 లక్షలు, ఆదిరెడ్డి శ్రీనివాస్ - రూ. 15 లక్షలు, పులివర్తి నాని - రూ. 10 లక్షల 116, దినేష్ రెడ్డి పోలంరెడ్డి - రూ. 10 లక్షలు, వేగేశ నరేంద్రవర్మ - రూ. 10 లక్షలు, గోవిందరావు - రూ. 10 లక్షలు, దేగల ప్రభాకర్ రావు - రూ. 10 లక్షలు, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ - రూ. 10 లక్షలు, బాజీ చౌదరి - రూ. 5 లక్షలు, గద్దె రామ్మోహన్ రావు - రూ 2 లక్షలు, గద్దె అనురాధ- రూ. 2 లక్షలు, యనమల దివ్య - రూ. 1 లక్ష, కంది చంద్రశేఖర్ రావు - రూ. 5,01, 116, గోవర్ధన్ రెడ్డి- రూ. 5 లక్షలు, జి కోటేశ్వరరావు- రూ. 1,00, 116, ఎం రాజశేఖర్ రూ- 1 లక్ష,అరిసిమిల్లి రాధాకృష్ణ - రూ. 13 లక్షలు, బొజ్జల సుధీర్ రెడ్డి - రూ. 10 లక్షలు గద్దె పద్మావతి - రూ. 2 లక్షలు అందచేశారన్నారు.

## 'ఖబడ్దార్ నా దగ్గర ఎవరి ఆటలు సాగవు' : చంద్రబాబు

- 43 ఏళ్లుగా టీడీపీ జెండా రెపరెపలాడుతుతుందంటే కార్యకర్తలే కారణమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- మళ్లీ జన్మ ఉంటే తెలుగు జాతి కోసం తెలుగుగడ్డపైనే పుడతానని వ్యాఖ్య



**కడప,మే 28 (వార్తాప్రభ) :** కడపలో మహానాడు రెండోరోజు అట్టహాసంగా ప్రారంభమైంది. రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ నేతలు, శ్రేణులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించారు. మహానాడు తొలిరోజు పలు కీలక అంశాలపై చర్చించుకున్నట్లు చెప్పారు. పార్టీ బలోపేతం, రాష్ట్ర ప్రజలకు మేలుచేసేలా చర్చలు సాగాయని వివరించారు. తెలుగుజాతి మొత్తం ఆరాధించే ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని చంద్రబాబు పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు జయంతి అంటే తెలుగుజాతికి పండగ రోజని తెలిపారు. ఒకే వ్యక్తి రెండు రంగాల్లో రారాజుగా రాణించడం చరిత్రలో చూడలేదన్నారు. తెలుగు సినీచరిత్రలో ఎవరెస్ట్?గా ఆయన ఎదిగారని వివరించారు. నీతి నిజాయతీ, పట్టుదల ఎన్టీఆర్ ఆయుధాలని తెలియజేశారు. ఆత్మగౌరవం, ఆత్మాభిమానాన్ని వీడని నేతని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**తెలుగు కుటుంబం కోసం ఆరు శాసనాలు :** నందమూరి తారక రామారావు 33 సంవత్సరాలు వెండితెరకు 13 ఏళ్లు రాజకీయాల్లో అద్వితీయ చరిత్ర సృష్టించారు. ఎన్టీఆర్ అంటే పేదవాడికి భరోసా రైతులకు నేస్తం. అన్ని వర్గాలు కీర్తించే ఏకైక నాయకుడు ఎన్టీఆర్. అధికారమంటే బాధ్యత పదవి అంటే సేవ అని నిరూపించారు. పాలకులంటే సేవకులని చెప్పి దేశ రాజకీయాల అర్థాన్నే మార్చారు. ఆయన రూపొందించిన పసుపు జెండా శాశ్వతంగా ఉంటుంది. తెలుగుజాతి ఉన్నంతవరకు ప్రజలకు నందమూరి తారక రామారావు గుర్తుంటారు. తెలుగు ప్రజల నమ్మకం, విశ్వాసం, భరోసా టీడీపీ జెండా. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో కొత్త ఒరవడి సృష్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

**తెలుగుజాతిని 2047కు ప్రపంచంలోనే ప్రథమస్థానంలో ఉంచాలి..** రాబోయే 40 ఏళ్లకు రోడ్‌మ్యాప్‌నకు రూపకల్పన చేసుకున్నాం. నా తెలుగు కుటుంబం కోసం ఆరు శాసనాలు చేసుకున్నాం. మళ్లీ జన్మ ఉంటే తెలుగు జాతి కోసం తెలుగుగడ్డపైనే పుడతా. కార్యకర్తే అధినేత శ్రేణులే సుప్రీం ఇది పార్టీ సిద్ధాంతం. 45 రోజుల్లో కోటికి పైగా సభ్యత్వం నమోదు చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం. తొలిసారి అసెంబ్లీకి 65 మంది యువతకు సీట్లు ఇచ్చిన చరిత్ర టీడీపీది. 61 మంది గెలిచారు. నూతన నాయకత్వం తీసుకొచ్చాం. అతి చిన్న వయస్సులో కేంద్రంలో మంత్రిగా రామ్మోహన్‌నాయుడు ఉన్నారని' చంద్రబాబు పేర్కొన్నారు.తెలుగుదేశం కొత్త తరహా పాలనకు శ్రీకారం చుట్టిందని చంద్రబాబు వివరించారు. ప్రజాభిప్రాయాలకు అనుగుణంగా పాలన అందిస్తున్నట్లు చెప్పారు. 43 ఏళ్లుగా టీడీపీ జెండా రెపరెపలాడుతుందంటే కార్యకర్తలే కారణమని తెలిపారు. శ్రేణులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రజలకు దగ్గరగా కార్యకర్తలు ఉండాలన్నారు. ప్రజలు మెచ్చే పాలన అందించాల్సిన బాధ్యత మనపై ఉందని చంద్రబాబు వెల్లడించారు. వివేకా హత్యకేసు విషయంలో నాలాంటి నాయకుణ్నే మోసం చేయగలిగారు. గుండెపోటుతో వివేకా చనిపోయారని ప్రచారం చేశారు. అందరిలా నేనూ నమ్మా. సాయంత్రానికి గొడ్డలిపోటు విషయం బయటికి వచ్చింది. నాపై నెపం వేసేందుకు దుష్ప్రచారాలు చేశారు. రాజకీయాల్లో కరడుగట్టిన నేరస్థులను ఎదుర్కొంటున్నాం. కోవర్టులుగా ఉంటూ ఇష్టారీతిలో హత్యా రాజకీయాలు చేస్తున్నారు. నేరస్థులు చేసే కనికట్టు మాయపై అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. నేరస్థులూ ఖబడ్దార్ తన దగ్గర ఎవరి ఆటలు సాగవని చంద్రబాబు హెచ్చరించారు. కోవర్టులను పార్టీలోకి పంపాలనుకుంటే మీ ఆటలు సాగవని చెప్పారు. వలస పక్షులు వస్తాయి పోతాయన్నారు. నిజమైన కార్యకర్త శాశ్వతంగా ఉంటారని తెలిపారు. కోవర్టుల పట్ల జాగ్రత్తగా ఉండాలని కార్యకర్తలకు చెబుతున్నట్లు పేర్కొన్నారు. నేరస్థులు చేసే కనికట్టు మాయపై అందరూ అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. 'సోషల్ మీడియాలో ఆడబిడ్డలపై దుష్ప్రచారాలు చేస్తే సహించం. ఆడబిడ్డలపై అసభ్యంగా ప్రవర్తించిన వారికి అదే చివరిరోజు అవుతుంది. రాజకీయంగా, ఆర్థికంగా నా ఆడబిడ్డలు మగబిడ్డలతో సమానంగా ఉండాలి. అన్నదాతగా అండగా ఉంటూ సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చాం. అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేశాం. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు, పోలవరం పూర్తిచేస్తాం. రాష్ట్రం మొత్తం సస్యశ్యామలం చేసే బాధ్యత మాది. యువశక్తి నిర్వీర్యం కావడానికి వీల్లేదని' చంద్రబాబు అన్నారు.

## క్రీడా రంగానికి విశేష ప్రాధాన్యత

- క్రీడా రంగానికి సీఎం రేవంత్ అధిక ప్రోత్సాహం
- 26వ సబ్ జూనియర్ జాతీయ రోయింగ్ ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, మే 28 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వము క్రీడల అభివృద్ధికి విశేష కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ మరియు అటవీ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అన్నారు. ఈరోజు హుస్సేన్ సాగర్ లేక్ వద్ద 26వ సబ్ జూనియర్ జాతీయ రోయింగ్ ఛాంపియన్ షిప్ ను ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణలో క్రీడల అభివృద్ధికి అధిక బడ్జెట్ ను కేటాయించడం జరిగిందని, రేవంత్ రెడ్డి గారు బాధ్యతలు తీసుకున్న తరువాత తెలంగాణలో విశేషమైన క్రీడా కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. యంగ్ ఇండియా సాధన లో భాగంగా యువత భవిష్యత్తు క్రీడా మైదానం ద్వారా నిర్మించాలని ఆలోచనతోనే రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందని అన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ గత ఏడాది కాలం నుండి క్రీడాభివృద్ధికి అనేక కార్యక్రమాలు నిర్వహించిందని, గ్రామీణ స్థాయి నుండి అంచలంచలుగా క్రీడాభివృద్ధి సాధించే దిశగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తుందని తెలిపారు. మరిన్ని జాతీయ అంతర్జాతీయ క్రీడా పోటీలు హైదరాబాదులో నిర్వహించడమే కాకుండా, గ్రామస్థాయిలో ఉన్న క్రీడాకారుల ప్రతిభకు ప్రోత్సాహం కల్పించే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయస్థాయిలో వివిధ ఫెడరేషన్లన్నీ తెలంగాణ వైపు చూస్తున్నాయని జాతీయస్థాయి టోర్నమెంట్లకు తెలంగాణ లో నిర్వహించడానికి ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోయింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి సింగ్ దేవ్, స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి, తెలంగాణ రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపీ మిథున్ రెడ్డి, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఇస్మాయిల్ బేగ్,రోయింగ్ ఫెడరేషన్ ప్రతినిధులు నయీముద్దీన్, బాలాజీ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు డ్రాయింగ్ అసోసియేషన్ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## పదో తరగతి మూల్యాంకనంలో ఒకటి, రెండు చోట్ల తప్పిదాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తి

- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం
- బాధిత విద్యార్థులు నష్టపోకుండా చూడాలని సూచన

**కడప,మే 28 (వార్తాప్రభ) :** ఈ ఏడాది జరిగిన పదో తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనంలో పలువురు విద్యార్థులు నష్టపోయేలా ఒకటి, రెండు చోట్ల జరిగిన తప్పిదాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. రీవాల్యుయేషన్, రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న తర్వాత విద్యార్థుల మార్కుల్లో వ్యత్యాసం కనిపించడాన్నితీవ్ర తప్పిదంగా ముఖ్యమంత్రి పరిగణించారు. నష్టపోయిన విద్యార్థులకు ఇంటర్ ప్రవేశాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. తప్పిదానికి బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుని, వెంటనే నివేదికను సమర్పించాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా వ్యవస్థాత్మక సంస్కరణలు తీసుకురావాలని ఆదేశించారు.

## ఎన్టీఆర్ కు ఘన నీరాజనం అర్పించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**అమరావతి,మే 28 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 102వ జయంతి సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు ఘన నివాళి అర్పించారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడిగా ఎన్టీఆర్‌ను అభివర్ణించిన పవన్ కల్యాణ్, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. "తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారి 102వ జయంతి సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక నీరాజనం. ఎన్టీఆర్ గారు తెలుగు సంస్కృతి, సినిమా, సమాజ సేవల్లో తనదైన ముద్ర వేశారు. మాయా బజార్, మిస్సమ్మ, సంపూర్ణ రామాయణం వంటి అనేక చిత్రాలలో అజరామర నటనతో చిరస్థాయిగా నిలిచిపోయారు. "సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు" అనే అక్షర సత్య ఆలోచన, రాజకీయాల పట్ల ఎన్టీఆర్ గారి దృక్కోణాన్ని తెలియచేస్తుంది. ఈ రోజు మహానాడు జరిగే కడప ప్రాంతానికి నీళ్లు అందించే తెలుగుగంగ ప్రాజెక్ట్ వంటి అనేక చారిత్రక నిర్ణయాలతో ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు.

# ఘనంగా దివంగత ఎన్టీఆర్ జయంతి కార్యక్రమం



**విస్సన్నపేట,మే 28 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు( బద్దె) ,తిరువూరు ఏఎంసి వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, మరియు గ్రామ మండల నియోజకవర్గ నాయకులు యువ నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ దంపతులు



**విస్సన్నపేట,మే 28 (వార్తాప్రభ) :** మాజీ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు జోగి రమేష్ కుమారుడు వివాహ శుభ కార్యక్రమానికి విస్సన్నపేట ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు హాజరయ్యారు. నూతన వధూవరులకు వారి ఆశీర్వాదాలను అందజేశారు .

# సినిమా హాళ్లు తనిఖీ చేసిన మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి



**విస్సన్నపేట,మే 28 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శ్రీరామ్, వెంకటేశ్వర థియేటర్లను మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సుజాత రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కారణజన్ముడు ఎన్టీఆర్ - పిన్నింటి రత్తయ్య...



**కృత్తివెన్ను,మే 28 (వార్తాప్రభ) :** బుధవారం నాడు అన్న ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలను స్థానిక మండల పరిధిలోని యండపల్లి నాలుగు రోడ్ల కూడలిలో వద్ద గల ఎన్టీఆర్ స్తూపం దగ్గర ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పిన్నింటి రత్తయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు మూడు తరాలకు స్ఫూర్తినిచ్చిన మంత్రాక్షరాలు అని, ఎన్టీఆర్ ప్రారంభించిన సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు కూడు, గూడు, గుడ్డ, కల్పించాలని నినాదంతో, రైతులకు ఉచిత విద్యుత్తు, ఆడవారికి రిజర్వేషన్లు వంటి పథకాలు తీసుకుని వచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. సినీ నటుడుగా రాముడు, కృష్ణుడు, వేంకటేశ్వరుడు, శివుడు, రావణుడు, దుర్యోధనుడు, భీముడు వంటి పౌరాణిక పాత్రలలో ఎన్టీఆర్ ను చూసిన తెలుగువారు ఆ పాత్రలను పోషించడానికి పుట్టిన 'కారణజన్ముడు' అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు బత్తుల పూర్ణ, పిన్నెంటినాగప్రసాద్ ఈమనచిన్నా పిన్నెంటిగంగరాజు పిన్నెంటిగణేష్ ఈమనరాంబాబు, సుంకర సాయి,పి.సత్యంబాబు,పివెంకటేశ్వరావు, చింతా బాబు, ఈమనకృష్ణ, గన్నాబత్తు పాండురంగారావు, మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా థియేటర్లు తనిఖీ చేసిన ఆర్డీవో మాధురి



**తిరువూరు,మే 28 (వార్తాప్రభ) :** తిరువూరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని సినిమా హాళ్ళను రెవిన్యూ సిబ్బందితో కలిసి ఆర్డీవో కే మాధురి తనిఖీలు చేపట్టారు. ప్రేక్షకులకు థియేటర్ యాజమాన్యం కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. తినుబండారాలు అధిక ధరలు వాటి నాణ్యత ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్ల శుభ్రత సినిమా హాళ్ళలో తీసుకోవలసిన జాగ్రత్తలను థియేటర్ యాజమాన్యాలకు సూచించారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి అన్నసంతర్పణ



**విస్సన్నపేట,మే 28 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని చంద్రుపట్ల గ్రామంలో తెలుగు తమ్ముళ్లు ఘనంగా ఎన్టీఆర్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో దివంగత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేకు కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

# టిఎన్టియుసి ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతోత్సవం..






**విజయవాడ,మే 28 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకారామారావు 102వ జయంతి వేడుకలు ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గం, శాసనసభ్యులు బోండా ఉమ ఆదేశాల మేరకు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం, టి ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. రైల్వే స్టేషన్ గడియారం స్థంభం వద్ద టిఎన్టియుసి స్టాండ్ అధ్యక్షులు దండూరి శ్రీ-ను, సెక్రటరీ, ఉప్పు శివ ఆధ్వర్యంలో అన్న నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ నియోజకవర్గ టి ఎన్ టి యు సి. అధ్యక్షులు గరిమెళ్ళ చిన్నా పాల్గొని కేక్ కట్ చేసి తదనంతరం స్వీట్లు (బ్రెడ్స్) పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సెంట్రల్ నియోజకవర్గం టిఎన్టియుసి అధ్యక్షులు గరిమెళ్ల చిన్నా మాట్లాడుతూ తెలుగువాడి ఆత్మగౌరవం కోసం పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని, అలాగే ఆస్తివాటాలో మహిళలకు సమానహక్కు కల్పించిన ఏకైక నాయకుడు నందమూరి తారకరామారావు అన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టడం కోసం ఆరోజు రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చిన మహా నాయకుడు నందమూరి తారక రామారావు అని, పట్వాడి వ్యవస్థను ఒకే ఒక్క సంతకంతో రద్దు చేసిన మహా నాయకుడు నందమూరి తారక రామారావు అని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు కండక్టర్ పోస్టు ఇచ్చిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీ దే అన్నారు బడుగు బలహీన వర్గాలవారిని రాజకీయ నాయకులుగా తయారుచేసి తీర్చి దిద్దిన, పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలల వ్యాపింప చేసిన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అనిఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి నాయకులు ముని అప్పలస్వామి, నీలం మధు, ఎన్ అప్పలనాయుడు, నాగేశ్వరావు, శంకర్, వెంకటేశ్వరావు, రాజేష్, ఫణి, ఎస్.కె బుజ్జి, సుధాకర్, సర్వేశ్వరరావు, లక్ష్మణ, జొన్నాడ పైడియ్య, అంజి బాబు, బెనహర్, వెంకట్రావు, నారాయణ, కొండల రాజు తదితర టిఎన్టియుసి కార్మికులు పాల్గొన్నారు.

# ఆకలి లేని సమాజం కొరకు మలబార్ కృషి అభినందనీయం..




**కాకినాడ,మే 28 (వార్తాప్రభ) :** ఆకలి లేని సమాజం సృష్టించేందుకు., మలబార్ గోల్డ్ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్ర సివిల్ సప్లైయిస్ కార్పోరేషన్ చైర్మన్ తోట సుధీర్ పేర్కొన్నారు. కాకినాడదేవాలయం వీధిలో గల మలబార్ గోల్డ్ షోరూంలో మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వర్డల్ హంగర్ డే పురస్కరించుకొని షోరూం డైరెక్టర్ అఖిల్ సత్యజిత్ నాయర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్ తోట సుధీర్ పాల్గొనగా, విశిష్ట అతిథిగా రిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మ శశిధర్ పాల్గొన్నారు.ముందుగా షోరూం మేనేజర్ సాయి శ్రీకాంత్ అతిథులకు స్వాగతం పలికారు.సభకు అతిథులను షోరూం మార్కెటింగ్ఇన్చార్జ్ పి.శ్రీరామ్ పరిచయం చేసారు. ఈ సందర్భంగా మలబార్ చారిటబుల్ చేపట్టిన హంగర్ ఫ్రీ వరల్డ్ గ్రామ్ వివరాలను మలబార్ డైరెక్టర్ అఖిల్ సత్యజిత్ నాయర్ వివరించారు. మలబార్ గోల్డ్ చారిటీ ద్వారా దేశవ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమల వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అతిథులకు తెలియజేసారు. మలబార్ గ్రూప్ తమ సిఎస్ఆర్ కార్యక్రమాల కోసం ఈ ఏడాదికిగాను 150 కోట్లు కేటాయించిందన్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆకలి తీర్చడం, పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ, పేదలకు గృహ నిర్మాణం వంటి అంశాల్లో తమ సామాజిక సేవ కార్యక్రమాలను కొనసాగిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రాష్ట్ర సివిల్ సప్లైయి కార్పోరేషన్ చైర్మన్ తోట సుధీర్ మాట్లాడుతూ ఆకలి రహిత ప్రపంచం సాధన దిశగా మలబార్ గ్రూప్ చేపట్టిన కార్యక్రమన్ని ప్రత్యేకంగా అభినందించారు. విశిష్ట అతిథిగా హాజరైన రిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మ శశిధర్ మాట్లాడుతూ ఆకలి రహిత సమాజ స్థాపనకు మలబార్ గోల్డ్ చేస్తున్న కృషి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.. షోరూం మార్కెటింగ్ ఇన్ చార్జ్ పి. శ్రీరాం మాట్లాడుతూ పర్యావరణ, సామాజిక పాలన సూత్రాల పట్ల మలబార్ గ్రూప్ బలమైన ప్రాధమిక నిబద్ధతను కలిగిం ఉందన్నారు. అనంతరం హంగర్ ఫ్రీ వరల్డ్ ప్రోగ్రాం వాహనాలను అతిథులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ కస్టమర్స్, మలబార్ గోల్డ్ షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని తాకిన ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**కాకినాడ,మే 28 (వార్తాప్రభ) :** కాకినాడ బోటు క్లబ్ దగ్గర శ్రీ శ్రీ కళావేదిక కాకినాడ జిల్లా కార్యవర్గం అందరూ కలిసి కాకినాడ బోర్డ్ క్లబ్ నందు ఉన్న ఉమర్ అలీషా విగ్రహం వద్ద నటరత్న ఎన్టీఆర్102 వ జన్మదిన వేడుకలు సందర్భంగా మజ్జిగ చలివేంద్రాన్ని కళావేదిక గౌరవ సలహాదారులు తురగా సూర్య రావు ప్రారంభించారు.అమ్మ కవి కొండేపూడి తాతబ్బాయి రచించిన కుసుమాక్షరాలు తేటగీతి సంపుటి డాక్టర్ ఉమర్ అలీషా పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు ఆవిష్కరించగా తొలి ప్రతి తురగా సూర్య రావు అందుకొని. అమ్మ కవి కొండేపూడి తాత అబ్బాయికి దుశ్శాలువాలతో సత్కరించారు పలువురు మాట్లాడుతూ ఒకే సూర్యుడు ఒకే చంద్రుడు ఒకే ఒక్క నటుడు ఎన్టీఆర్ అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమ్మ కవి కొండేపూడి తాతబ్బాయి రాష్ట్ర కార్యదర్శి, ఎమ్.ఎల్లమాంబ, శ్రీశ్రీ కళావేదిక గౌరవ సలహాదారులు తురగా సూర్యరావు, ఉమర్ అలీషా పీఠం కన్వీనర్ పి.సూరిబాబు, కాకినాడ రూరల్ డివిజన్ ఎల్లమాంబ లక్ష్మీ, కె.వీరభద్రరావు ఎస్.కె.భాషా,రిటైర్డు పోస్టల్ సహా యా పోస్ట్ మాస్టర్ జి.వి.లక్ష్మీ నారాయణ, ఎస్. సూర్యనారాయణ కార్యదర్శి, టి.విజయ-రత్నం కార్యదర్శి,టి. ప్రసన్న కుమార్. సభ్యులు,డాక్టర్ వేదుల శ్రీరామ్ శర్మ (శిరీష )సభ్యులు, ఎం.వి.లక్ష్మణరావు, శ్రీ శ్రీ కళావేదిక కాకినాడ జిల్లా కార్యవర్గం అందరూ ముఖ్య అతిథి సన్మాన కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు.శ్రీశ్రీ రాష్ట్ర కమిటి అంతర్జాతీయ చైర్మన్ ప్రతాప్ కుమార్ జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరి, భూషణం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి.పి.సారథి సమక్షంలో ఈ కార్యక్రమం జరిగినది.

# కారణజన్ముడు నందమూరి తారక రామారావు

● బాపులపాడు మండలం లో ఘనంగా జయంతి వేడుకలు






**హనుమాన్ జంక్షన్,మే 28 (వార్తాప్రభ) :** తెలుగు చలన చిత్ర సీమలో ప్రఖ్యాత నటుడిగా, రాజకీయాల్లోకి వచ్చి వినూత్న వరవడి సృష్టించిన నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని వీరవల్లి సొసైటీ మాజీ అధ్యక్షులు, ప్రస్తుత తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ అన్నారు. అన్న ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా బుదవారం ఉదయం వీరవల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి సురేంద్ర మోహన్ బెనర్జీ పూలదండ వేశారు.అనంతరం తెలుగు దేశంపార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారణ జన్ముడు నందమూరి తారక రామారావు అని అన్నారు. తెలుగు దేశం పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మహా వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు గుండపనేని ఉమా వరప్రసాద్, కలపాల శ్రీధర్ , అమృతపల్లి సూర్యనారాయణ, మండాది రవీంద్ర, సుబ్బారావు, లంక అజయ్ తదితరులు పాల్గొన్నారు. కాగా రంగన్నగుడెం గ్రామంలో మొవ్వా వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కసుకుర్తి నారాయణ రావు, కసుకుర్ధి వేణు బాబు, మొవ్వ సాంబశివరావు,కసుకుర్తి సాంబశివరావు,లంక కృష్ణ, కొలుసు సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు. కాకులపాడు గ్రామంలో చలసాని శ్రీనివాసరావు , తానంకి స్వామిదాసు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 102 వ జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎన్టీఆర్ సేవలను ప్రస్తుతించారు.ఈ కార్యక్రమంలో పడకల చంద్ర శేఖర్,మహమ్మద్ యజమానిల్ల, పర్వతనేని రామకృష్ణ ,ముడిగిరి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జన్మదినోత్సవం



**ఆగిరిపల్లి, మే 28 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి లో టిడిపి పార్టీ టౌన్ అధ్యక్షుడు పామర్తి నరసింహారావు అధ్యక్షతన జరిగిన, తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలలా చాటి, తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీకగా తెలుగుదేశం పార్టీని స్థాపించి,రాష్ట్ర మరియు దేశరాజకీయాలకు ప్రజా కేంద్రక సిద్ధాంతాలను పరిచయం చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు మడుపల్లి గోపాల్ ,ఆగిరిపల్లి సర్పంచ్ చౌవటపల్లి విక్టర్ బాబు , కాజా కిషోర్ ,యస్. యస్ బాబు , షేక్ ఖాదర్ , రాయల సాంబశివరావు,బోనం శ్రీనివాసరావు ,పరసా రాంబాబు ,దుప్పుల సీతయ్య , షేక్ చాన్ భాషా ,ఆగిరిపల్లి మండల బిజెపి అధ్యక్షుడు కొవ్వలి బాబురావు %ఒ% సంగా రంగారావు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జి.కొండూరు లో ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు





**జి.కొండూరు,మే 28 (వార్తాప్రభ) :** విశ్వవిఖ్యాత నవరస నటనా సార్వభౌమ, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డా. నందమూరి తారక రామారావు 102వ జయంతిని జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బడుగు రమేష్ (బుజ్జిబాబు) ఆధ్వర్యంలో బుధవారం ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పీర్ల పంజా సెంటర్ లో ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి, చిత్ర పటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేస్తూ నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ తెలుగు వాడి గుండె గుడిలో కొలువైన యుగపురుషుడు ఎన్టీఆర్ అని నాయకులు కొనియాడారు.ఎన్టీఆర్ ముఖ్యమంత్రి గా పరిపాలన చేసిన కాలంలో రామ రాజ్యాన్ని తలపించిందని పేర్కొన్నారు. పేదలకు కూడు, గుడ్డ, నీడ అనే నినాదంతో కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కట్టబెట్టిన ఏకైక సంఘసంస్కర్త నందమూరి తారక రామన్న అని అన్నారు.రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పక్కా గృహాలు, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, వృద్ధాప్య పింఛన్లు వంటి ఎన్నో చారిత్రాత్మక సంస్కరణలు తీసుకొచ్చిన మహా నాయకుడు నందమూరి తారక రాముడు అని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పజ్జూరు విజయ్,వుయ్యూరు రమణ, పజ్జూరు శ్రీనివాసరావు (తాపీ మేస్త్రి), పజ్జూరు వెంకటస్వామి,పజ్జూరు శ్రీనివాసరావు (మీ-సేవ), మాజీ సర్పంచ్ చందా చిననాగయ్య, పటాపంచల నరసింహారావు,బాదినేని సీతారామరాజు,బూరుసు శివ, కందుల విశ్వ కుమార్, పజ్జూరు వెంకయ్య (ముఠా వెంకయ్య), బేతపూడి ఏసు, బేతపూడి చిన నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జి.కొండూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**జి.కొండూరు, మే 28 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆ గ్రామపంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగతనేత నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలను ఘనంగా బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా బసవలింగేశ్వర రావు గ్రామ సచివాలయం సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం గ్రేడ్ 5 సెక్రటరీ నళిని, ఎం ఎస్ కె ఇంద్రజ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# వెండి కుంభహారతి సమర్పణ



**గన్నవరం,మే 28 (వార్తాప్రభ) :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ప్రార్థన మందిరం నందు అమ్మవారికి 235 గ్రాముల వెండి కుంభహారతిని శ్రీ పబ్బతి సత్యనారాయణ అండ్ సన్స్ వారి మనవరాలి చి సౌ ల రిషిత శ్రీ సంజన పుట్టినరోజు సందర్భంగా సమర్పించినారు ఈ కార్యక్రమంలో ప్రార్థనా మందిరం అధ్యక్షులు కందగడ్డల కృష్ణారావు పెదబాబు కోశాధికారి మడుపల్లి బాలకృష్ణమూర్తి ఉపాధ్యక్షులు కూర్మాల సత్య శ్రీనివాస్ కుమార్ మరియు భక్తులు పాల్గొన్నారు వెండి కుంభ హారతిని సమర్పించిన వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసినారు



**స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి కార్యక్రమానికి మాట,పాటలతో విజయవంతంగా యాంకరింగ్ చేసిన గాయకులు, వ్యాఖ్యాత రాజబాబును కలెక్టర్ రాహుల్ మీనా మరియు డి.ఆర్.ఓ వెంకట రావు లు సభికుల హర్ష ద్వానాల మధ్య సన్మానిస్తున్న దృశ్యం**

–కాకినాడ,మే 28 (వార్తాప్రభ) :

## దుండిగల్ మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

● ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**దుండిగల్ మే 28 (వార్తాప్రభ)** : దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై బుధవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండిమైసమ్మ – మియాపూర్, బహదూర్ పల్లి – కొంపల్లి రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. అదేవిధంగా మల్లం పేట్ రోడ్డు విస్తరణ పనుల్లో అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాల మార్పు వంటి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని, తద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చన్నారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని అన్నీ వార్డులలో మిగిలిపోయిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి దుండిగల్ మున్సిపాలిటీని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, ట్రాఫిక్ ఏసిపి గిరి ప్రసాద్, ఎమ్మార్వో మతిన్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ ననగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

**నూతన కమిటీ అధ్యక్షులుగా చెన్నాపురం యాదయ్య నియామకం**



**జవహర్ నగర్, మే, 28:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమీటిని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులు గా చెన్నాపురం యాదయ్య, గౌరవ అధ్యక్షులుగా కొయ్యాడ వెంకటేష్, ఉపాధ్యక్షులుగా రమణా రెడ్డి, మరాఠి బాబు ప్రధాన కార్యదర్శి. బూడిద వెంకటేష్ కోశాధికారి కోట్ల చెన్నా రెడ్డి జాయింట్ సెక్రటరీ పి. శ్రీను, మురళి, ప్రచార కార్యదర్శి ఆర్. రాములు, మధు సుధన్ రావ్, కె. శ్రీనివాస్ ఎం. పోచయ్య, సలహాధారులు కె. ఐలయ్య, వై. మల్లేష్, ఎం. మాధవ్ ఎస్. కుమార్ కార్యవర్గ సభ్యులు ఆర్. యాదగిరి, కె. బాబు, బి. వీరాస్వామి ఎన్. యాదయ్య, రమేష్, ప్రసాద్, మహేష్, మోజెష్ తో నూతన కమీటిని ఎన్నుకోవడం జరిగింది.

## అంగన్వాడి,బస్తీ దవాఖాన లను పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తెస్తాం

**- కార్పొరేటర్ హామీద్ పటేల్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన**



**శేరిలింగంపల్లి,మే 28 (వార్తాప్రభ)**:కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీలో కొందరు వ్యక్తులు ప్రభుత్వ అంగన్వాడీ స్థలాన్ని కబ్జాయత్నం చేస్తే అడ్డుకొని పిఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ స్థానిక నాయకులు, ప్రజలతో కలసి శంకుస్థాపన చేస్తారు.త్వరగా అంగన్వాడీ, బస్తీ దావఖానా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకోస్తామని అన్నారు.ఎక్కడ కూడా ప్రభుత్వ స్థలాలని కబ్జాయత్నాలు చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.అలాగే ప్రతి బస్తీ, కాలనీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అన్నారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ హమీద్ పటేల్,సీనియర్ నాయకులు నరసింహ సాగర్, బసవ రాజు,షేక్ చాంద్ పాషా,శ్రీనివాస్ గౌడ్,రవి శంకర్ నాయక్,నందు,హినాయత్, గువ్వల రమేష్,జుబెర్, రామకృష్ణ,లక్ష్మి బాయ్,సాగర్ చౌదరి,ఆనంద్ చౌదరి,హిమమ్, సాయి బాబు, రమేష్,స్వామి సాగర్,మల్లికార్జున రెడ్డి,అబ్దుల్ కరీం, మొహ్మద్ మతీన్, కృపాకర్,అబ్దుల్ వసీం,శ్రీరామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ చైర్మన్ గా నూతనంగా నియమితులైన డాఎం అనిల్ యాదవ్ ని ఢిల్లీ "ఇందిరా భవన్" లో మర్యాదపూర్వకంగా కలసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ వి హనుమంత్ రావు మరియు ఆల్ ఇండియా యాదవ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ **వార్తా ప్రభ, హైదరాబాద్:**

## ప్రజలకు మేలైన మౌలిక సదుపాయాల కల్పనకు సిద్ధంగా ఉన్నాం.

**కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,మే 28 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ ఎన్టీఆర్ నగర్ లో గల సోఫా కాలనీ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులతో మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు వారు సూచించారు.గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ కాలనీ అధ్యక్షులు రాజు నాయక్,ప్రధాన కార్యదర్శిశ్రీనివాస్,ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు సుమన్ ,వేణు గోపాల్ రెడ్డి , కృష్ణ,హీరియ నాయక్,కలియ నాయక్,శ్రీనివాస్,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ సోఫా కాలనీ వాసులు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతికి చిరస్మరణీయులు ఎన్టీఆర్

**-శాసనసభ్యులు గాంధీ**



**శేరిలింగంపల్లి,మే28 (వార్తాప్రభ)**: తెలుగుజాతి ఇలవేలుపు,మరణం లేని జననం,తెలుగుజాతి కీర్తి మకుటం,తెలుగునేల ముద్దుబిడ్డ, తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక,విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ,నటరత్న, పద్మ,మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్బంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని 100 ఫీట్ రోడ్డు లో త్రివేణి సర్కిల్ లో పద్మ,స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస రావు,రాగం నాగేందర్ యాదవ్,ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పూలమాల వేసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఘన నివాళు లర్పించారు.ఈ సందర్బంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర చిరస్థాయిగా వేసుకున్న నాయకుడు,సూర్య చంద్రులు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిన మాహానుభావుడు,విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ,నటరత్న,పద్మ స్వర్గీయ డా.నందమూరి తారక రామారావు,ఎన్టీఆర్ 102వ జయంతి ని పురస్కరించుకుని జయంతి వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో, విశ్వ విఖ్యాత నట సార్వాభౌమునిగా యావత్ ప్రపంచానికి ఆయన ఒక కళాప్రవీనుడిగా,కుల,మత బేధం లేకుండా అందరి అభివృద్ధి కోసం కృషి చేసిన సాక్షాత్ భగవత్ స్వరూపుడుగా అందరివాడు అయినటువంటి మన అన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీ.శే.నందమూరి తారకా రామారావు కి జన్మదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని,పిఏసి చైర్మన్ గాంధీ తెలియజేసారు.అదేవిదంగా ఎంతో మందికి ఆయన స్ఫూర్తి ప్రదాత అని పిఏసి చైర్మన్ గాంధీ కొనియాడారు.రాజకీయాలకు నూతన నిర్వచనం ఇచ్చి కోట్లాది జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు,పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారం కైవసం చేసుకొని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నానుడి నిజం చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం గా ముందుకు వెళ్లారని బడుగు బలహీన వర్గాలకు,యువత కు రాజకీయ అవకశాలు కలిపించి కొత్త అధ్యాయం ఎన్టీఆర్ గారుసృష్టించారని,మరణం లేని జననం.తెలుగువాడి కీర్తిని నలుదిశలా ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న మహానుభావుడు అని,పేదవాడు బ్రతకడానికి కనీస అవసరాలైన తిండి, గూడు,బట్ట అని నమ్మి వాటిని కల్పించి వారి జీవితాలలో వెలుగు నింపారని,అభివృద్ధి ,సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన అందించిన పరిపాలన దక్షకుడు అని,పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేశారాని, ఆస్తి హక్కు కలిపించారని,మహిళలకు రిజర్వేషన్,మహిళ సాధికారికథకు విశేష కృషి చేసిన మహాను బావుడు ఎన్టీఆర్ అని పిఏసి చైర్మన్ గాంధీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు,అభిమానులు, శ్రేయాబిలాషులు,ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## జూన్ 8 వ తేదీన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం పంపిణీ..

**● చేప ప్రసాదం పంపిణీ కోసం ఫిషరీస్ డిపార్ట్మెంట్ నుండి 1.5 లక్షల చేపల ఏర్పాటు ● చేప ప్రసాదం కోసం వచ్చే భక్తులకు గత సంవత్సరం కంటే అదనంగా మరిన్ని ఏర్పాట్లు చేయాలి ● నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలి , అగ్నిమాపక బృందాలు అప్రమత్తంగా ఉండాలి ● పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి జిహెచ్ఎంసీ,విద్యుత్ తదితర డిపార్ట్మెంట్లు సమన్వయం చేసుకొని పని చేయాలి ● చేప ప్రసాదం పంపిణీ సమీక్షా సమావేశంలో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్, మే 28** :(వార్తా ప్రభ ప్రతినిధి)జూన్ 8 వ తేదీన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో చేయాల్సిన ఏర్పాట్ల పై సచివాలయంలో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, జీహెచ్ ఎంసీ కమిషనర్, హైదరాబాద్ కలెక్టర్ వివిధ విభాగాల అధికారులు సమీక్షా సమావేశం లో పాల్గొన్నారు.హైదరాబాద్ లో 185 సంవత్సరాలుగా ఉబ్బస వ్యాధిగ్రస్తులకు బత్తిని సోదరులు పంపిణీ చేస్తున్న చేప ప్రసాదం పై ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. లక్షలాది మంది పాల్గొనే చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో పోలీసులు పకడ్బందీ భద్రతా చర్యలు తీసుకోవాలని లా అండ్ ఆర్డర్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పోలీస్ అధికారులకు సూచించారు. ఈసంవత్సరం చేప ప్రసాదం పంపిణీ కోసం 1.5 లక్షల చేప పిల్లలను ఏర్పాటు చేసినట్లు ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారులు తెలిపారు. చేప పిల్లల ఖర్చును నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ భరించాలని సూచించారు. వచ్చే భక్తులకు క్యూ లైన్ లో ఇబ్బందులు లేకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని ,మహిళలకు వృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. వీఐపీ పాస్ లు లిమిట్ గా పెట్టడం వల్ల సామాన్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని సూచించారు. చేప ప్రసాదం కోసం బయట రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉండడంతో వారికి సరిపడ తాగునీటి సౌకర్యాలు , టాయిలెట్స్ ఏర్పాటు , స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసే బోజన సౌకర్యాలకు ఇబ్బందులు లేకుండా వారికి జీహెచ్ఎంసీ నుండి సహకారం అందించాలని పేర్కొన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ కి వచ్చే వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్ చుట్టూ పది పార్కింగ్ ప్రదేశాలు ఎరోటి చేసినట్టు వెల్లడించారు. వాహనాలు మొరాయించినప్పుడు వాటిని తీసుకెళ్లడానికి క్రేన్ వాహనాలు సిద్ధం చేసుకోవాలని సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.చేప ప్రసాదం పంపిణీ పూర్తయ్యే వరకు జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బంది ఉండేలా చూడాలని,మొబైల్ టాయిలెట్స్ ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు.గార్బేజ్ తరలింపునకు వాహనాలు సిద్ధం చేయాలని తెలిపారు. వెటర్నరీ డాక్టర్ లు ఫిష్ పర్యవేక్షణ చేస్తారని , ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆహార పర్యవేక్షణ ఉంటుందని అధికారులు మంత్రి పొన్నం దృష్టికి తీసుకెళ్లారు. దూద్ బౌలి, నాంపల్లి లో కరెంట్ ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ కి రావడం కోసం ఆర్టీసీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, కాచిగూడ ,చర్లపల్లి నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయనున్నారు. చేప ప్రసాదం పంపిణీ జరిగే ప్రదేశాల్లో వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ,నాలుగు హెల్త్ క్యాంపులు ,నాలుగు అంబులెన్స్ లు ఏర్పాటు చేస్తున్నట్టు వైద్యాధికారులు తెలిపారు. చేప ప్రసాదం వేసే వాలంటీర్లకు సీపీఆర్ శిక్షణ ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. చేప ప్రసాదం కోసం టోకెన్ లకు అదనపు కౌంటర్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఐ అండ్ పీఆర్ ఎప్పటికప్పుడు ప్రకటనలు ఇవ్వడం చేప ప్రసాదం కోసం వచ్చే సౌకర్యాలు తదితర వాటిపై చూసుకోవాలని తెలిపారు. లయన్స్ క్లబ్ , ఎన్సిసి నుండి వాలంటీర్ లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అన్ని డిపార్ట్మెంట్ లను కోఆర్డినేట్ చేసుకోవడానికి 20 ప్రాంతాల్లో ఒక ఆర్డీవో,ఒక అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.సమీక్షా సమావేశంలో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,అడిషనల్ సిపి విక్రమ్ సింగ్ మాన్, సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి,రెవెన్యూ ,హెల్త్,ఫైర్, వాటర్ వర్క్, ఆర్ అండ్ బి , బత్తిని కుటుంబ సభ్యులు బత్తిని అమరనాథ్ గౌడ్ , గౌరీ శంకర్ ,చంద్రశేఖర్ ,శివ శంకర్ , సంతోష్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిలో సగం విరిగిన స్తంభం

**ప్రమాదం గుప్పెట్లో నాగారం మున్సిపాలిటీ ప్రజలు**



**కీసర, నాగారం, మే,28:(వార్తా ప్రభ)** నాగారం మున్సిపల్ పరిధిలోని నాగారం ప్రధాన రహదారిలో దర్గా ముందు ఉన్న స్ట్రీట్ లైట్ స్థంభం సగానికి పైగా వంగి పక్కనే ఉన్న వేప చెట్టు కొమ్మ పైన సపోర్ట్ తో ఆగింది. రహదారి పైన వెళ్లే ప్రయాణికులకు ఇటువంటి ప్రమాదం జరగకుండా ముందు జాగ్రతగా స్తంభాన్ని తొలగించి కొత్తది పెట్టాలని విద్యుత్ అధికారులను నాగారం ప్రజలు కోరుచున్నారు. వచ్చేది వర్ష కాలం.ఇదురు గాలులు ఏదైనా ప్రమాదం జరగక ముందే ముందు జరగ్రత్త తీసుకోవడం మంచిది దయచేసి ఈ సమస్యని పరిష్కరించాలని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు మరియు మున్సిపల్ అధికారులను నాగారం ప్రజలు భయపడుతూ అనుక్షణం భయభ్రాంతులకు గురవుతున్నారు. కావున సంబంధిత అధికారులు వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చేయాలి చేయకపోతే అనేక అనర్థాలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే వర్షాకాలం వచ్చింది కాబట్టి వర్షాల వలన ఏ టైంలో ఏ అనర్థం జరుగుతుందో తెలియదు ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని దీన్ని అతి త్వరగా పునరుద్ధరించాలని అని ప్రజలు కోరుకుంటున్నారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఎన్టీఆర్ కు ఘన నివాళు లర్పించిన నేతలు



**శేరిలింగంపల్లి,మే 28 (వార్తాప్రభ )**:శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని హైదర్ నగర్, ఎన్టీఆర్ సర్కిల్,భాగ్యనగర్, ఎల్లమ్మబండ మరియు పలు కాలనీలలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు,పీఏసీ ఛైర్మెన్ అరికపూడి గాంధీ మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ తో కలిసి స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకల్లో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత నేత అని అన్నారు.తన నటనతో ప్రత్యేక గుర్తింపు సాధించుకుని,ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి, విలక్షణ నటుడిగా,రాజకీయ నాయకుడిగా,ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన ఎన్టీఆర్ గారు అన్నిరంగాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు.ఈ వేడుకల్లో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, పవన్ కుమార్,పురం విష్ణువర్ధన్ రెడ్డి,తదితర డివిజన్ల సీనియర్ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హరిహర సుతుడు అయ్యప్ప సేవలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**నిజాంపేట్ మే 28 (వార్తాప్రభ)** : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ డివిజన్ శ్రీనివాస్ నగర్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయం 2వ వార్షికోత్సవ వేడుకలకు బుధవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని హరిహర సుతుడు అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్ గురు స్వామి, బ్రహ్మ శ్రీ రాజన్ నంబూద్రి గురు స్వామి, నాగార్జున ఆచార్యులు (లాలూ స్వామి) ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... నిజాంపేట్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం భక్తుల కోరికలు తీరుస్తూ అనతి కాలంలోనే అభివృద్ధి చెందిందన్నారు. అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు భక్తులపై తప్పక ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రఘూవేంద్ర రావు, రవి కిరణ్, బాలాజీ నాయక్,బొర్రా దేవి చందు ముదిరాజ్,ఆలయ కమిటీ సభ్యులు ఉంగరాల శ్రీనివాస్, హరి బాబు, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## "నార్త్ సిటీ స్కూల్ విద్యార్థులను" ఆశీర్వదించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ మే 28 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ సూరారం వెంకటరామ్ నగర్ కి చెందిన నార్త్ సిటీ హై స్కూల్ కి చెందిన విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన ఎస్ఎస్సి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులు అనుష్క నూనె (586), వివేక్ (571), జాన్సీ (567), కుంకుమ్ (558) ఝాన్సీ (557), గణేష్ (557), అర్చన (553), మనిత్ (552) లకు ఎమ్మెల్యే "ఉన్నత ఆశయాలతో విద్యను అభ్యసించి విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును రూపొందించుకోవాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## అమెరికా వద్దు.. యూరప్ ముద్దు..

అంతర్జాతీయ ఉన్నత విద్యలో ఒక స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ముఖ్యంగా భారతీయ విద్యార్థులతో సహా వివిధ దేశాలకు చెందిన వారు, తమ ఉన్నత విద్య కోసం అమెరికాకు బదులుగా యూరప్ దేశాల వైపు మొగ్గు చూపుతున్నారు. అమెరికాలో అంతర్జాతీయ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఆంక్షలు, వీసా సమస్యలు, అనిశ్చితి వంటివి ఈ మార్పునకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. దశాబ్దాలుగా ప్రపంచ స్థాయి విద్య, పరిశోధనా అవకాశాలు, మంచి కెరీర్ అవకాశాల కోసం విద్యార్థులకు అమెరికా ఒక ప్రధాన గమ్యస్థానంగా ఉండేది. అయితే ఇటీవలి కాలంలో కఠినతరం అవుతున్న వలస విధానాలు, వీసాల రద్దు సంఘటనలు, సాధారణంగా నెలకొన్న అనిశ్చిత వాతావరణం అంతర్జాతీయ విద్యార్థులలో తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. ఈ ఆందోళనల కారణంగా చాలా మంది విద్యార్థులు తమ విద్యా గమ్యస్థానాలను పునరాలోచించుకుంటున్నారు. అంతర్జాతీయ విద్యార్థులకు యూరప్ ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారడానికి అనేక కారణాలు ఉన్నాయి. అమెరికాకు భిన్నంగా, చాలా యూరోపియన్ దేశాలు విద్యార్థుల పట్ల మరింత సరళమైన వలస విధానాలను కలిగి ఉన్నాయి. ఇది తక్కువ బ్యూరోక్రటిక్ అడ్డంకులకు దారితీస్తుంది. అలాగే, చదువు పూర్తయిన తర్వాత తమ భవిష్యత్తు గురించి భద్రతా భావాన్ని కలిగిస్తుంది. విద్యా స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇవ్వడం, సామాజికంగా తక్కువ ఆంక్షలు ఉండటం కూడా విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. యూరోపియన్ విశ్వవిద్యాలయాలు అమెరికాలోని వాటితో పోలిస్తే చాలా తక్కువ ట్యూషన్ ఫీజులను కలిగి ఉండటం ఒక ముఖ్యమైన ఆకర్షణ. కొన్ని దేశాలలో, అంతర్జాతీయ విద్యార్థులకు కూడా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ఉచితంగా లేదా చాలా తక్కువ ఫీజులతో విద్యను అందిస్తాయి. తక్కువ జీవన వ్యయంతో కలిపి, ఇది యూరోపియన్ విద్యను ఆర్థికంగా చాలా మంది విద్యార్థులకు అందుబాటులోకి తెస్తుంది. అనేక యూరోపియన్ దేశాలలో ప్రశాంతత, సామాజిక స్థిరత్వం, స్వాగతించే వాతావరణం ఉన్నాయి. ఇది అమెరికాలో వలసల చుట్టూ ఉన్న రాజకీయ వాతావరణానికి విరుద్ధంగా ఉంటుంది. విద్యార్థులు తమ చదువులపై, వ్యక్తిగత ఎదుగుదలపై దృష్టి పెట్టడానికి ఇది ఒత్తిడి లేని వాతావరణాన్ని సృష్టిస్తుంది. యూరప్‌లో అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలు, బలమైన అకడమిక్ సంప్రదాయాలు, అత్యాధునిక పరిశోధనా సౌకర్యాలు పుష్కలంగా ఉన్నాయి. జర్మనీ, ఫ్రాన్స్, నెదర్లాండ్స్, స్కాండినేవియన్ దేశాలు వివిధ రంగాలలో తమ శ్రేష్ఠతకు ప్రసిద్ధి చెందాయి. ఇవి ఆంగ్లంలో బోధించే కోర్సులను అందిస్తాయి. ప్రపంచం నలుమూలల నుండి అత్యుత్తమ అధ్యాపకులను ఆకర్షిస్తాయి. అంతర్జాతీయ ప్రతిభను నిలుపుకోవడానికి అనేక యూరోపియన్ దేశాలు చురుకుగా విధానాలను అమలు చేస్తున్నాయి. గ్రాడ్యుయేషన్ తర్వాత అనుకూలమైన పోస్ట్-స్టడీ వర్క్ వీసా ఎంపికలను అందిస్తున్నాయి. విలువైన పని అనుభవాన్ని పొందడం, గ్రాడ్యుయేషన్ తర్వాత కెరీర్‌ను నిర్మించుకునే అవకాశం చాలా మంది విద్యార్థులకు ముఖ్యమైన ప్రోత్సాహకం. యూరప్‌లో చదువుకోవడం విభిన్న సంస్కృతులను అనుభవించడానికి, కొత్త భాషలను నేర్చుకోవడానికి, ఖండం అంతటా విస్తృతంగా ప్రయాణించడానికి అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది. ఇది విద్యార్థుల దృక్పథాన్ని విస్తృతం చేస్తుంది. నేటి ప్రపంచంలో ఎంతో విలువైన ప్రపంచ అవగాహనను వారికి అందిస్తుంది. అమెరికా నుండి యూరప్‌కు విద్యార్థుల వలసలు క్రమంగా పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. మొదటి నుండే యూరప్‌ను ఎంచుకోవడం, అంతర్జాతీయ విద్యార్థుల ప్రాధాన్యతలలో గణనీయమైన పునరాలోచన వ్యక్తమవుతోంది. అమెరికా ఇప్పటికీ గణనీయమైన విద్యా ప్రతిష్టను కలిగి ఉన్నప్పటికీ, వీసాలను పొందడం, నిర్వహించడం, ఆర్థిక భారం వంటి ఆచరణాత్మక అంశాలు చాలా మందిని ప్రత్యామ్నాయాల వైపు చూసేలా చేస్తున్నాయి. ఈ మార్పు సవాళ్లు, అవకాశాలు రెండింటినీ అందిస్తుంది. యూరోపియన్ దేశాలకు, ఇది ప్రజ్ఞావంతులను ఆకర్షించడానికి, తమ ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయడానికి, అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడానికి ఒక అవకాశం. విద్యార్థులకు, ఇది విస్తృత ఎంపికలను, అలాగే వారి విద్యా ఆశయాలతో పాటు స్థిరత్వం, సరసమైన ధరలు, స్వాగతించే వాతావరణం వంటి వాటిని అందించే గమ్యస్థానాన్ని ఎంచుకునే సామర్థ్యాన్ని సూచిస్తుంది. ప్రపంచ పరిణామాలు కొనసాగుతున్నందున, యూరోపియన్ విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయ విద్యార్థులకు ఒక ప్రముఖ గమ్యస్థానంగా తమ స్థానాన్ని పదిలపరుచుకునే అవకాశం ఉంది. ఇవి అకడమిక్ ఎక్సలెన్స్, సాంస్కృతిక వైవిధ్యం, విజయవంతమైన భవిష్యత్తుకు మరింత ఊహించదగిన మార్గం వంటి వాటిని అందిస్తాయి.

## హృదయం దేవుని ఆలయం




దేవునితో సహవాసము
చేయాలోయ్! దినదినము
దైవ నామ స్మరణతో
కావాలోయ్! పరిశుద్ధము
మనసులోని మాలిన్యము
పోగొట్టుకోవాలోయ్!
భగవంతునికి నిలయము
కావాలోయ్! ఈ హృదయము
చిత్తశుద్ధి అవసరము
దైవానికి ప్రీతికరము
వాక్ శుద్ధే ప్రధానము
ఇవ్వాలోయ్! ప్రాధ్యాన్యము
హృదయమే దేవాలయము
కాపాడుకో! అనునిత్యము
భగవంతుడు దిగివచ్చి
చేయునోయి! నివాసము

**గద్వాల సోమన్న**
,సెల్:9866414580

## 48వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో ఘనంగా
# ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు





**విజయవాడ పశ్చిమ మే 28 : (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రుల ఆరాధ్యదైవం,యుగ పురుషుడు నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం 48 వ డివిజన్ అధ్యక్షులు పేరాబత్తుల రమణ కొనియాడారు. బుధవారం 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరా బత్తుల రమణ ఆధ్వర్యంలో దివంగత ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలకు ప్రజలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేరా బత్తుల రమణ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు సేవ చేయాలనే మహోన్నత ఆశయంతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే ముఖ్యమంత్రి అయ్యారని వివరించారు. ఆడపిల్లలకు ఆస్తిలో సమాన వాటా, కిలో రెండు రూపాయల బియ్యం, వ్యవసాయానికి రాయితీలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అమలు చేశారని కొనియాడారు. ఆయన బాటలోనే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ నాయకులు ఉప్పాడి రాము,బోయళ్ల కృష్ణ, ఎస్.కె. నాగూర్, పిళ్ళా సాయి, ముచ్చిపల్లి శ్రీను, కరుణాకర్ , ఎస్ కె. సుభాని, అక్బర్ ,రషీద్ , నెర్జీ పోలయ్య , చౌక్కర అప్పారావు, బర్ల రామారావు, మాగం రమేష్, రాయన రాజా , పేరా బత్తుల వీర కుమార్, పేరాబత్తుల రాజేశ్వరి, ఇలిపిళ్ల లక్ష్మి, దాసరి నాగమణి ,వీర్ల వెంకట రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటేషనల్ కెమిస్ట్రీతో నాణ్యమైన పరిశోధనలు





**విజయవాడ పశ్చిమ, మే 28: (వార్తా ప్రభ ప్రతినిధి)**నిజమైన ప్రయోగాల కోసం అవసరమైన ఖరీదైన రసాయన పదార్థాలు, సామగ్రి అవసరం లేకుండా సాఫ్ట్‌వేర్‌లో మోడలింగ్ ద్వారా నాణ్యమైన పరిశోధనలు చేయడం కంప్యుటేషనల్ కెమిస్ట్రీ ద్వారా సాధ్యమవుతుందని ఎస్.ఆర్.ఎం విశ్వవిద్యాయలం రసాయనశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మహేష్ కుమార్ రావా అన్నారు. కె.బి.ఎన్. కళాశాల రసాయనశాస్త్ర విభాగం, రీసెర్చ్ సెల్ సంయుక్త నిర్వహణలో బుధవారం 'కంప్యుటేషనల్ కెమిస్ట్రీ' అంశంపై ఫ్యాకల్టీ డవలప్మెంట్ ప్రోగ్రాం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మహేష్ కుమార్ మాట్లాడుతూ కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ మేళవింపుతో ఏర్పడిన రసాయనిక పరిశోధన విభాగమే కంప్యుటేషనల్ కెమిస్ట్రీ అని, దీనిద్వారా అణువు స్థాయిలో జరిగే మార్పులను సైతం స్పష్టంగా అర్థం చేసుకోవచ్చున్నారు. డ్రగ్ డిజైన్‌లో మాలిక్యూళ్లను మోడలింగ్ చేసి, తక్కువ సమయంలో ప్రభావవంతమైన మందులను అభివృద్ధి చేయవచ్చున్నారు. ల్యాబ్‌లో జరిగే సుదీర్ఘ ప్రయోగాల కన్నా కంప్యూటర్ సిమ్యులేషన్ ద్వారా వేగంగా ఫలితాలను పొందవచ్చున్నారు. పారిశ్రామిక రసాయనాలు పరిసరాలపై చూపే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేయటం సాధ్యమవుతుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ ఫార్మసీ, మెటీరియల్స్ సైన్స్, బయోకెమిస్ట్రీ వంటి అనేక రంగాల్లో కంప్యుటేషనల్ కెమిస్ట్రీ విస్తృతంగా ఉపయోగపడుతోందన్నారు. హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, విభాగాధిపతి ఒ.శైలజ, రీసెర్చ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కె.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హిందీ మహా విద్యాలయాన్ని పునర్నిర్మాణంతో
# మహర్దశ కల్పించాలని వినతి

**విద్యాలయ ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**



**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వన్ టౌన్, తారాపేట లోని గాంధీ కొండ దిగువన శిధిలావస్థకు చేరుకొని కాలక్రమేణ, మరుగున పడి, కనుమరుగైన హిందీ మహా విద్యాలయాన్ని పునర్ నిర్మించాలని పూర్వ విద్యార్థులు,మరియు అధ్యాపకులు పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కు వినతి పత్రం అందజేశారు. హిందీని ఒక జాతీయ భాషగా చేర్చి జాతి సమైక్యతను ప్రోత్సహించడానికి మహాత్మా గాంధీ సమకాలీకులు , స్వాతంత్ర సమరయోధులు ప్రముఖ హిందీ పండిట్ , చర్ల జనార్ధన స్వామి ఆధ్వర్యంలో విజయవాడ, పశ్చిమ నియోజకవర్గంలోనీ గాంధీ కొండ దిగువన అనేక దశాబ్దాల పాటు హిందీ మహా విద్యాలయం దేదీప్యమానంగా వెలుగొందింది. జాతి సమైక్యతను ప్రోత్సహించి,సాహిత్యం, భాషా ప్రాముఖ్యతపై దృష్టి పెట్టి విశేష సేవలు అందించిన హిందీ విద్యాలయం ప్రాముఖ్యతను నేటి తరానికి అందించాలనే ఉద్దేశంతో పూర్వ అధ్యాపకుడు పొట్నూరు దేవరాజ్ కుమార్, పూర్వ విద్యార్థి బాయన హేరంభ కుమార్ లు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కు వినతి పత్రం అందజేయగా బుధవారం గాంధీ కొండ దిగువన హిందీ మహా విద్యాలయం కనుమరుగైన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్తానని ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు.

## మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలో దివంగత నందమూరి
# తారక రామారావు కి ఘన నివాళులు

- మ్యాక్స్ చట్టం రూపశిల్పి దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్
- ఎన్టీఆర్ ఆశయాలు పాటిస్తూ.. కోట్లాది రూపాయల టర్నోవర్ కి చేరుకున్న కృష్ణా మిల్క్ యూనియన్
- కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు



**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రుల ఆరాధ్యదైవం, తెలుగింటి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన యుగ పురుషుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 102 వ జయంతి వేడుకలను కృష్ణా మిల్క్ యూనియన్ (మిల్క్ ఫ్యాక్టరీ ) ప్రాంగణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలో గల ఎన్.టి.ఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసిన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భముగా చైర్మన్ మాట్లాడుతూ మ్యాక్స్ చట్ట రూపకర్త, సహకార రంగ స్ఫూర్తి ప్రదాత, సహకార రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన మహనీయుడు ఎన్.టి.ఆర్ అన్నారు. ఆయన అవలంబించిన విధానములు మరియు సహకార రంగము బలోపేతానికి ఆయన చేసిన కృషి ఫలితమే జిల్లా లో సహకార వ్యవస్థ భారతదేశంలోనే అత్యుత్తమమైనదిగా, ఆదర్శవంతంగా పనిచేస్తోందన్నారు. మ్యాక్స్ చట్టము ద్వారా రైతులకు స్వయం ప్రతిపత్తి కలిపించి వారి ఉత్పాదనలకు వారే ధర నిర్ణయించుకోవాలి అనే ఎన్.టి.ఆర్ ఆశయాలు మరియు ఆలోచనలను తు.చా. తప్పకుండా పాటిస్తూ, దేశంలోనే అత్యధిక పాల సేకరణ ధరను చెలిస్తున్న సహకార సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని,కోట్లాది రూపాయలు టర్నోవర్ స్థాయికి చేరుకొందని చైర్మన్ ఈ సందర్భముగా తెలిపారు. అంతే కాకుండా పాడి రైతులకు క్రమం తప్పకుండా ధర వత్యాసము చెల్లించుట, మరియు వివిధ పాడి రైతు మరియు పశు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ అహర్నిశలు పాడి రైతుల ఆర్థిక స్వాలంబనకు మరియు అభివృద్ధికి కృషి చేస్తున్న సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని తెలిపారు. భవిష్యత్తు లో ఎన్.టి.ఆర్ గారి స్ఫూర్తితో పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి మరింత కృషి చేద్దామని ఈ సందర్భముగా పిలుపినిచ్చారు. ఈ కార్యక్రమములో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు, సమితిబోర్డు డైరెక్టర్స్ చలసాని చక్రపాణి , నెలకుదిటి నాగేశ్వరరావు , శ్రీమతి నెక్కలపు వాణిశ్రీ , చెరుకూరి లవయ్య, ట్రస్ట్ డైరెక్టర్ గోళ్ళ పూర్ణ మల్లికార్జునరావు సమితి అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# హెల్మెట్ ధారణతో తప్పిన ప్రాణాపాయం



**ఇబ్రహీంపట్నం, మే 28 (వార్తా ప్రభ ప్రతినిధి):** హెల్మెట్ ఒకరి ప్రాణాన్ని కాపాడింది. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటుపల్లి గ్రామం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. అతను తలకు హెల్మెట్ ధరించి ఉండటంతో ప్రాణాపాయం తప్పింది. హెల్మెట్ మీ రక్షణ కవచం.. హెల్మెట్ ధరించండి అంటూ తరచూ ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించడం, జరిమానాలు విధించడం, హెల్మెట్ ధరించేలా చూడటం ప్రమాద సమయాల్లో ప్రాణాలను కాపాడుతుందని పలువురు వ్యాఖ్యానించారు.

## కార్పొరేషన్ లో దివంగత నందమూరి తారక రామారావు 102 జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర బుధవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్లో దివంగత నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను సిబ్బందితో ఘనంగా నిర్వహించారు. ముందుగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావులని, ఆయన ప్రజాసేవతో అపారమైన పేరు ప్రఖ్యాతులను సంతరించుకున్నారు. ఆయన నేతృత్వంలో రాష్ట్రానికి చేసిన సేవలను మనం ఎప్పటికీ మరిచిపోలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, పర్యవేక్షణ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన ఎన్టీఆర్

**కెయూ ఉపకులపతి ఆచార్య కె రాంజీ**



**మచిలీపట్నం మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశ స్థాయిలో తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు కె దక్కుతుందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు బుధవారం కృష్ణా విశ్వవిద్యాలయం లో మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు 102 వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ఖ్యాతి ఎన్టీఆర్ దే అన్నారు. నటుడుగా చరిత్రలో నిలిచిపోయే పాత్రలు పోషించిన ఎన్ టి రామారావు భారతరత్న పురస్కారానికి అర్హులన్నారు. రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ యుగపురుషుడు ఎన్టీఆర్ అని, ఆయనతో దగ్గరిగా గడిపే అవకాశం తనకు లభించడం మరువలేనన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష మాట్లాడుతూ రాష్ట్రంలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, వ్యవసాయ విశ్వవిద్యాలయం లు ఏర్పాటు చేసిన చరిత్ర ఎన్ టి రామారావు సొంతమన్నారు. తొలుత ఎన్టీఆర్ చిత్ర పటానికి ఉపకులపతి ఆచార్య కె రాంజీ, రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఆర్థిక గణాంకాధికారి రతన్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు, సహాయ ఆచార్యులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## థియేటర్లలో తనిఖీ చేసిన ఎమ్మార్వో



**ఇబ్రహీంపట్నం,మే 28(వార్తా ప్రభ ప్రతినిధి):**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో బుధవారం నాడు ఇబ్రహీంపట్నం,కొండపల్లి లోని థియేటర్లను తనిఖీ చేశారు ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో వెంకటేశ్వర్లు. థియేటర్లలో తీసుకున్న సేఫ్టీ మెజర్స్,సరైన సదుపాయాలు ఉన్నాయా లేదా అని వివరాలు సేకరించారు. థియేటర్ క్యాంటీన్స్‌లో ధరల పట్టిక, ప్రేక్షకులకి ఏ రేటుకు అమ్ముతున్నారన్న దానిపై ఆరా తీశారు. ప్రేక్షకులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించరాదని, నిబంధనలను పాటించాలని థియేటర్ యజమానులను ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి ఎన్టిఆర్ జయంతి వేడుకలు

**ముఖ్యమంత్రిగా ఆయన సేవలు మరువలేనివి... తహాశీల్దారు బి.మురళి**



**చేజర్ల మే 28 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన తహాశీల్దారు కార్యాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతిని పురస్కరించుకుని చేజర్ల మండల తహాశీల్దారు బి.మురళి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ప్రజలకు ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోయా యని కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. అందుకే ప్రజలు ఇప్పటికీ కూడా ఆయనను స్మరించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు మస్తానయ్య ఆర్ఐ వెంకటేశ్వర్లు తదితర రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నగర పాలక వార్డ్, సర్కిల్ స్థాయిలలో యోగాంధ్ర పోటీలు

- జూనియర్, యంగ్, సీనియర్ గ్రూప్ కేటగిరీల్లో పోటీలు
- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర








**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ (ప్రతినిధి)** మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా వార్డ్, సర్కిల్ స్థాయి యోగా పోటీలు జరగనున్నాయని.. వార్డ్ స్థాయి విజేతలు సర్కిల్ స్థాయికి, సర్కిల్ స్థాయి విజేతలు జిల్లాస్థాయికి, జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయికి అర్హత సాధిస్తారని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం కనకదుర్గ వారధి వద్దగల రివర్ ఫ్రంట్ పార్క్ లో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని , నగర ప్రజలకు పిలుపునిచ్చారు.ఆసనాల ప్రదర్శన (సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామం, మెడిటేషన్), ఆర్టిస్టిక్ యోగా (యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్‌ప్లే), వైజ్ఞానిక యోగా (యోగా క్విజ్, యోగా పోస్టర్, యోగా స్లోగన్, యోగా ఎస్సే), యోగా పోర్ట్‌ఫోలియో, యోగా ఫోటోగ్రఫీలో పోటీలు జరుగుతాయని, (గ్రూప్ విభాగంలో సింక్రనైజ్డ్ గ్రూప్ యోగా, మిక్స్‌డ్ ఏజ్ గ్రూప్ యోగా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూనియర్ గ్రూప్ (10–18 ఏళ్లు), యంగ్ గ్రూప్ (19–35 ఏళ్లు), సీనియర్ గ్రూప్ (35 ఏళ్లు, ఆపైన) కేటగిరీల్లో పోటీలు జరుగుతాయని.. వార్డు స్థాయి పోటీలు మే 26 నుంచి 30వ తేదీ వరకు జరుగుతాయని.. ఔత్సాహికులు ఆయా వార్డ్ కార్యదర్శిని సంప్రదించాలని సూచించారు. యోగా స్లోగన్, యోగా పోర్ట్‌ఫోలియో, యోగా ఫోటోగ్రఫీ విభాగాల్లో పోటీపడాలనుకునే ఔత్సాహికులు తమ ఎంట్రీలను జూన్ 10వ తేదీలోగా vmcyo-gandhra@gmail.com మెయిల్‌కు పంపించాల్సి ఉంటుందని, తమ ఎంట్రీలతో పాటు పేరు, చిరునామా, మొబైల్ నంబరు వివరాలను తెలియజేయాలి. వివిధ పోటీల్లో విజేతలకు అవార్డుల ప్రదానం ఉంటుందని, ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కె షమీ ప్రాజెక్ట్ ఆఫీసర్ యు సి డి విభాగం పి వెంకట నారాయణ, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల మనస్సులో ఎన్టీఆర్ చిరస్మరణీయుడు -మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు



**జగ్గయ్యపేట మే 28 (వార్తప్రభ )** తెలుగు ప్రజల మనస్సులలో ఎన్టీఆర్ చిరస్మరణీయంగా నిలిచి ఉంటాడని,శ్రీరాం సుబ్బారావు అన్నారు.బుధవారం నాడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 102వ జయంతిని పురస్కరించుకుని జగ్గయ్యపేట పట్టణంలోని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ టతాతయ్యఊ నివాసం నుండి శ్రీరాం చిన్నబాబు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు చేరుకొని స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు విగ్రహానికి శ్రీరాం సుబ్బారావు , నెట్టెం శివరాం పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో స్థానిక వైద్య సిబ్బంది వారు నిర్వహించిన ఎన్టీఆర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తదనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ఫ్రూట్స్ బ్రెడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్లు అన్ని నమ్మి ప్రజాపక్షపాతిగా వారి శ్రేయస్సుకు అహర్నిశలు శ్రమించారన్నారు.తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు అని,తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరుచుకున్న నటుడు నందమూరి తారక రామారావు అని తెలిపారు.తెలుగు భాష పై తెలుగు నేలపై ఆయన ముద్ర అజరామరం అని అన్నారు.సినిమా రంగమైనా,రాజకీయ వేదిక అయినా అన్ని చోట్ల కోట్లాది మంది మనసులో నిలిచిపోయిన యుగ పురుషుడు నందమూరి తారక రామారావు అని తెలిపారు.ప్రజలకు ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.మహిళలకు ఆస్తిలో సమాన హక్కు తీసుకు వచ్చారన్నారు.సంక్షేమ పథకాలు ఎన్నో ప్రవేశ పెట్టి పేదల గుండెల్లో నిలిచి పోయారన్నారు.రంగంలోనైనా తనదైన ముద్రతో ప్రజల అభిమానాల్ని పొంది వారి గుండెల్లో చిర స్థానాన్ని సంపాదించుకున్న అజరామరుడు ఎన్టీయార్ అని అన్నారు.సి నీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి ప్రతి పేదవాడికి పట్టెడన్నం పెట్టిన మహామనిషి ఎన్టీఆర్ అని కొనియాడారు.ఎన్టీఆర్ కలలు గన్న ఆశయాలను చంద్రబాబు నాయుడు తీరుస్తూ పార్టీని మరింత బలోపేతం చేశారన్నారు.రాజకీయ చైతన్య దీపికగా వెలుగొందారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కృతిక ఫౌండేషన్ సంస్థ ద్వారా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు "తెలంగాణ డిసిపి చేతులు మీదుగా బెస్ట్ నంది అవార్డు పొందిన మహిళలు"

- సమాజ హితవు కోసం అందరూ ముందుకు రావాలి
- హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు



**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా విజయవాడ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సౌత్ ఇండియా ఉమెన్ పోర్టు ప్రెసిడెంట్ కొండా జయలక్ష్మి , ఎన్టీఆర్ జిల్లా జగ్గంపూడి జేఎన్ఆర్ కాలనీ ఉమెన్ పోర్టు ప్రెసిడెంట్ షేక్ షహనాజ్ , ఉమెన్ పోర్టు వైస్ ప్రెసిడెంట్ నేమాలా భవాని. 25వ తారీకు హైదరాబాదులో కృతిక ఫౌండేషన్ సంస్థ ద్వారాగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ డిసిపి చేతులు మీదుగా బెస్ట్ నంది అవార్డు తీసుకోవడం హర్షణీయం .వీరు హెచ్ఆర్సీఐ ద్వారా గా చేసిన సేవలను గుర్తించి వీరికి ప్రశంసా పత్రం కూడా అందజేయడం జరిగింది...సౌత్ ఇండియా ఉమెన్ పోర్టు ప్రెసిడెంట్ కొండా జయలక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ.హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా ద్వారా మేము కమిటీ నెంబర్ల వాళ్ళ సహకారంతో. అనేక కార్యక్రమాలు చేస్తూ. సమాజానికి ఉపయోగపడే విధంగా మేము చేసిన కృషిని మా సంస్థ గుర్తించి ఈరోజు మాకు ఈ అవార్డులు ఇవ్వడం మాకు చాలా గర్వంగా ఉందని. అలాగే మన సంస్థలో ఉన్నటువంటి వాళ్ళందరూ కూడా సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని""" కొండ జయలక్ష్మి పిలుపునిచ్చారు

## డిప్యూటీ సీఎం సినిమా హరి హర వీరమల్లు రిలీజ్ కి ముందే

# బెజవాడ లో అధికారుల ఆట మొదలైంది.

### విజయవాడ పశ్చిమలో మొదలైన సినిమా థియేటర్ల తనిఖీలు





**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని సినిమా థియేటర్లు లో అధికారులు తనిఖీలు మొదలైయ్యాయి. పశ్చిమ తహశీల్దార్ ఇంతియాజ్ భాషా ,తన సిబ్బంది తో బుధవారం 46 వ డివిజన్ పరిధిలోని సాయి రామ్ థియేటర్ లో తనిఖీలు నిర్వహించారు. ఇన్నాళ్లు ఏనాడు లేనంత గా సినిమా థియేటర్లు ఇంత పకడ్బందీగా తనిఖీ లు చేయడానికి బలమైన కారణం రాజకీయ పార్టీల కోణాలే అని అతిసామాన్యులక్కూడా అర్థమవుతుంది. వెండితెర హీరోలు రాజకీయ రంగంలో కి వచ్చి రాష్ట్రాల రాజకీయ పార్టీల మనుగడ పై తిరుగులేని దెబ్బ తీసిన చరిత్ర మొదట తమిళనాడులో ఊపిరి పోసుకొన్నాగాని రాను రాను తెలుగు తెరపైకి రాజ్యమేలిన ఆనాటి ఆంధ్రుల ఆరాధ్యదైవం నందమూరి తారకరామారావు తెలుగు తెరనుండి రాజకీయ రంగులు పులుముకొని 9 నెలల్లోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేలా చేశారు. రంగుల సినిమా ప్రపంచం కాల క్రమేణా రాజకీయ పార్టీల రొచ్చులో కూరుకుపోతున్నాయనే అపవాదు మూటగట్టుకోంది. పెద్ద సినిమా... చిన్న సినిమా... అంటూ తమలో తామే భేదాలు సృష్టించుకొన్నారు. అదే అదనుగా రిలీజ్ మొదట్లో కొన్ని రోజులు సినిమా టికెట్ ధరలు పెంచుతూ అనుమతి ఇవ్వాలని సినిమా ఇండస్ట్రీలో పెద్దలు రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలిసి విజ్ఞప్తి చేసే సంప్రదాయంకి తెర లేపారు. ఇప్పుడు ఆ సంప్రదాయం పక్కన పెట్టేసారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక సినిమా ఇండస్ట్రీలో పెద్దలు ఎవ్వరిని కలవలేదు. ఇది కేవలం రాజకీయ విభేదాలు కుట్ర గానే కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.దాన్ని నిజం చేస్తూ నటకీయంగా వచ్చే నెల 1 నుండి రాష్ట్రంలో సినిమా థియేటర్లు బంధు చేయగానే కుటిలమైన చర్యలకు కొందరు సాహచించారు.అందుకే తెలుగు సినిమా ఇండస్ట్రీలో కొందరు ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం పుచ్చుకున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సినిమా వసూళ్ల దెబ్బ తీసేందుకు కొందరు కుట్ర పన్నారనేది బహిరంగ రహస్యమే. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సినిమా థియేటర్లు తనిఖీలు జరిగుతున్నాయి.వరి జిల్లాలోని థియేటర్లలో అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. థియేటర్ల నిర్వహణ,సౌకర్యాలపై అధికారులు మంగళవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు చేశారు. థియేటర్లలోఆహార నాణ్యత, ధరల నియంత్రణ, టికెట్ ధరలు, తినుబండారాల ఫిట్నెస్, ఫైర్, ఫుడ్ సేఫ్టీ, శానిటేషన్ తదితర అంశాలను పరిశీలించారు.ప్రేక్షకులు సినిమా హాల్ వరకూ రావాలంటే.రాష్ట్ర వ్యాప్తంగా మల్టీప్లెక్సులు, సింగిల్ స్క్రీన్లో ఆహార పదార్థాలు, శీతల పానీయాలవ్యాపారంలోనూ గుత్తాధిపత్యం సాగుతోందనే విషయం కూడా ప్రభుత్వం దృష్టికి వచ్చినందున దీనిపై విచారణ చేపట్టాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి పవన్ కల్యాణ్ సూచించారు. ప్రేక్షకులు కుటుంబ సమేతంగా సినిమా హాళ్లకు రావాలంటే తినుబండారాలు, పానీయాల ధరలు చూసి వెనుకంజ వేసే పరిస్థితి రాకూడదని పవన్అభిప్రాయపడ్డారు. ఆయన అభిప్రాయం ప్రకారం రాష్ట్రంలో ,నగరంలో ఈ తనిఖీలు ఊపందుకొన్నాయి.

## 48వ డివిజన్లో బెవర జోగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు

**విజయవాడ పశ్చిమమే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 48 వ,డివిజనులో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 102 వ,జయంతి వేడుకలు తెదేపా నాయకులు బెవర జోగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బెవర జోగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను కొనియాడారు. ఈ కార్యక్రమం విజయవాడ పార్లమెంటు సభ్యులుకేశినేని శివనాద్ (చిన్ని), తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కె నాగుల్ మీరా ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు పిల్లా బంగారయ్య , ఏకే అక్బర్ ఖాన్, ఈది పార్వతి, గూడేల శ్రీను, మద్దినేని మోహనరావు, ఎస్.కె సుభాని, ఎస్.కె నాగూర్, లింగం వాణి, గూడేల రాంబాబు, పిల్లా సాయి, సగురు పిల్ల వాసు, గొల్లవెల్లి నరసింహారావు, చొక్కార లక్ష్మణ, తమ్మిన సోమేశ్, తమ్మిన శేఖర్, పైలా దుర్గారావు, తమ్మిన ఆటకేష్, కొరగంజి ఉగాది, లల్లా కరుణకుమార్ , బంక జన, కొరికాని ధర్మ,కంచుపల్లి శ్రీను, పిళ్ళ బాలాజీ. మజ్జి సింహాద్రి,బెవర తేజ,కొరగంజి రాజు,గేదెల కనకరావు, అద్దూరి గోవింద,పండు రామకృష్ణ,చొక్కార కనకరావు,బొల్లి సింహాచలం మరియు యువకులు 48వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## ఘనంగా యుగపురుషుడు జయంతి వేడుకలు





**కంకిపాడు మే 28 (వార్తా ప్రభ, ప్రతినిధి)** మండల కేంద్రమైన కంకిపాడు పరిసర గ్రామాలలో విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, యుగ పురుషుడు నందమూరి తారక రామారావు 108వ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. కంకిపాడు తహసిల్దార్ కార్యాలయం రోడ్డులోని ఎన్.టి. ఆర్ విగ్రహానికి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎ. ధనయ్య , పూలమాల వేసి నివాళులర్పించి, కూటమి నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం గ్రామ టిడిపి అధ్యక్షులు చిత్తూరు నాగేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ కాకుమాను రమేష్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని పేషెంట్లకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ప్రతినిధులు యలమంచిలి కిషోర్ బాబు, పులి శ్రీను, కొండ నాగేశ్వరరావు, అన్నే రామారావు, ఏనుగు జయప్రకాష్, బండి నాంచారయ్య, దివి రోహిణి కుమార్, సి. హెచ్.సి చైర్మన్ రోహిణి కుమారి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కంకిపాడు పంచాయతీ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకొని సర్పంచ్ బాకీ రమణ, ఉపసర్పంచ్ రాచూరు చిరంజీవి, వార్డు సభ్యులు చిట్టూరి కోటయ్య, టిడిపి నాయకులు బాకీ రాజు, కంకిపాడు రమేష్, కేక్ కట్ చేసి సిబ్బందికి పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.మండలంలోని కోలవెన్ను గ్రామంలో ఎన్టీఆర్ 108వ జయంతి పురస్కరించుకొని గ్రామ పార్టీ అధ్యక్షులు బొబ్బ శ్రీను ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ ఏర్పాటులో జనసైనికుల కీలక పాత్ర

### అక్కల రామ్మోహన్రావు (గాంధీ)

**నూరు సభ్యత్వాలు నమోదు చేసిన చిట్టేలు సోదరులకు అభినందనలు**



**ఇబ్రహీంపట్నం,మే 28(వార్తా ప్రభ ప్రతినిధి):** కూటమి ప్రభుత్వం ఏర్పాటులో జనసేన పార్టీ అధినాయకులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో జన సైనికులు కీలక పాత్ర పోషించారని అన్నారు జనసేన పార్టీ అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్రావు(గాంధీ).కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం ఫెర్రీ లో చిట్టేలు కోటేశ్వరరావు – హరీష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అక్కల గాంధీ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చింది అంటే మీలాంటి జనసైనికు ల మరియు వీర మహిళల కృషి అని, ఇది మన ప్రభుత్వం – మంచి ప్రభుత్వం అన్నారు. కష్ట సమయాల్లో సైతం పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు అండగా ఉండటానికి అధినాయకుడు పవన్ కళ్యాణ్ ప్రమాద బీమా కల్పించారన్నారు.ఫెర్రీ లో వందకు పైగా సభ్యత్వాలు పూర్తిచేసిన చిట్టేలు కోటేశ్వరరావు హరీష్ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బోలియ శెట్టి శ్రీకాంత్, కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, జనసేన సెంట్రల్ ఆంధ్రా జోన్ సభ్యులు యర్రంశెట్టి సాంబశివరావు (నాని), యర్రంశెట్టి సాయి, వేమూరి వెంకట్, కర్రెల కుమార్, నాగేశ్వరరావు,ఆంజనేయులు, వీర మహిళలు అనిత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరిపాలెం సెంటర్లో అన్న నందమూరి తారక రామారావు గారి 102 వ జన్మదిన వేడుకలు.





**విజయవాడ పశ్చిమమే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ. నియోజకవర్గ పరిధిలోనిస్థానిక 38 వ డివిజన్ కుమ్మరి పాలెం సెంటర్లో దివంగత వ౦౦ఖ్యవ౦౦(తి చంద్రబాబు నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ గుండారపు హరిబాబు, తెలుగుదేశం సీనియర్ నాయకులు కామా దేవరాజు, వేమూరు మల్లికార్జున రావు, మైలవరపు వీరబాబు, సురభి బాలు,కె శివ శర్మ, షేక్ అబ్దుల్ సత్తార్, రెంటపల్లి రవికుమార్, ఖండవిల్లి సాంబశివయ్య, ఏలూరు వెంకన్న, దొడ్డి సత్యనారాయణ, చింతపల్లి సత్యనారాయణ, దొడ్డి సుబ్రహ్మణ్యం, రామిశెట్టి విజయ్, మరియు స్థానికులు పాల్గొన్నారు.

## దేశంలో సంక్షేమపాలనకు ఆద్యుడు అన్న నందమూరి తారక రామారావు

### శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట మే 28 (వార్తప్రభ)** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగువారి ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన నాయకుడు రాజకీయాల్లో తిరుగులేని మహా నాయకుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా కడప మహానాడు ప్రాంగణంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి జగ్గయ్యపేట నియోజకవర్గం టిడిపి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ. దేశంలో సంక్షేమ పాలనకు ఆధ్యుడు అన్న నందమూరి తారక రామారావు అని అన్నారు.కృషి, పట్టుదల, క్రమశిక్షణ అనే ఆయుధాలతో అయన ఎదిగిన తీరు అందరికి ఆదర్శం అని అన్నారు.యన్టీఆర్ తోనే రాష్ట్ర రాజకీయాలో చైతన్యంపేదవాడి ఆకలిని తీర్చిన వ్యక్తి యన్టీఆర్ అని అన్నారు.ఎన్టీఆర్ యుగపురుషుడని, సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో కిలో బియ్యం 2 రూపాయల పథకం తీసుకువచ్చారని పేర్కొన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసం కూడు,గూడు,గుడ్డ అనే మూడే మూడు విధానాలతో ముందుకు సాగారన్నారు.సంక్షేమానికి మారుపేరుగా ఎన్టీఆర్ నిలిచారని అన్నారు.ఎన్టీఆర్ కు మరణం లేదని,తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ వల్లే రాజకీయ చైతన్యం వచ్చిందన్నారు.ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తు చేశారు.మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.నందమూరి తారక రామారావు తెలుగునాట నిరుపేదకు అలనాటి రామరాజ్య సంక్షేమాన్నిఅందించిన మానవతావాది. తెలుగు జాతికితరతరాలకు సరిపడా ఖ్యాతిని వారసత్వంగాఇచ్చిన తెలుగు వెలుగు ఎన్టీఆర్ అని అన్నారు. పేదరికంలేని సమాజాన్ని, కులమతాలకు అతీతమైనసమసమాజాన్ని స్థాపించాలన్న ఎన్టీఆర్ కలనునిజం చేయడమే మన కర్తవ్యం కావాలి అని అన్నారు.అన్న నందమూరి తారక రామారావు అడుగుజాడల్లో నడుస్తూ అభివృద్ధి సంక్షేమాన్ని తన రెండు కళ్ళుగా భావించి రాష్ట్రంలో అందరికీ సముచిత న్యాయం కల్పిస్తూ అభివృద్ధి పథంలో పరిపాలిస్తున్న మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చిట్టూరి సుభాష్, తాటి రామారావు, దోప్పలపూడి నవీన్, దుప్పలపూడి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ దొంగని అదుపులో తీసుకున్న పోలీసులు



**కృత్తివెన్ను మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేశామని బందరు రూరల్ సీఐ నాగేంద్ర ప్రసాద్ అన్నారు. బుధవారం కృత్తివెన్ను పోలీస్ స్టేషన్లో ఎస్సై పైడి బాబుతో కలిపి సీఐ నాగేంద్ర ప్రసాద్ పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిపి లక్ష్మీపురం పల్లిపాలెం వద్ద ద్విచక్ర వాహనదారుల పత్రాలను తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తిని అనుమానాస్పదంగా అదుపులోకి తీసుకున్నామన్నారు. విచారణలో బంటుమిల్లి కృత్తివెన్ను పరిసర ప్రాంతాలలో ఏడు ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసి పల్లిపాలెం వద్ద డొంకలలో ఉంచి వాటిని తర్వాత అమ్మడానికి సిద్ధం చేసినట్లు నిందితుడి ద్వారా సమాచారం రాబట్టారు. నిందితుడు పశ్చిమగోదావరి జిల్లా యనమదురు గ్రామానికి చెందిన వాడని గుర్తించారు. చెడు వ్యసనాలకు బానిసై ఇటువంటి పనులు చేస్తున్నట్లు పోలీసులు విచారణలో తేలింది అన్నారు. ఈ కేసులో కృత్తివెన్ను ఎస్ఐ పైడి బాబు, మిగతా సిబ్బందిని సీఐ ప్రత్యేకంగా అభినందించారు.

# తెలుగుజాతిని తెలుగు గౌరవాన్ని కాపాడిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్

**వక్కలగడ్డ చంద్రశేఖర రావు**



**హనుమాన్ జంక్షన్, మే28(వార్తాప్రభ)**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అభిమానులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి నివాళులర్పించారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు వక్కలగడ్డ చంద్రశేఖర రావు తెలుగుదేశం జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా చంద్రశేఖర రావు మాట్లాడుతూ ప్రపంచంలో తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని గుర్తు చేసుకున్నారు.తెలుగుజాతిని తెలుగు గౌరవాన్ని కాపాడిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ వారు మహిళలకు స్టీల్ ప్లేట్లు భోజనం ఏర్పాటు చేయటం అభినందనీయమని చంద్రశేఖర రావు అన్నారుపేద ప్రజల అభివృద్ధికి విశేష కృషి చేసిన మహానాయకుడు ఎన్టీఆర్ అని పరుచూరి బుచ్చి రామయ్య అన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవ ఎన్టీఆర్ అని తెలుగుదేశం సీనియర్ నాయకులు లింగం శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు కొత్తపల్లి రామకృష్ణ,లింగం రామలింగేశ్వరరావు, ధోనె రాము, ధోనె అశోక్,ధోనె సుబ్బు, మామిడాల సుబ్బారావు, తుమ్మల రాంబాబు,నల్లి బోయిన శ్రీనివాసరావు, ఆటో శ్రీను, ధోనె ఆనంద్, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉడత అనూషను అభినందించిన...

# మాజీ ఎమ్మెల్యే మేకపాటి





**చేజర్ల మే 28 (వార్తాప్రభ)** 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన చేజర్ల మండలం గొల్లపల్లి వైఎస్సార్సీపీ నాయకులు ఉడతా చిన్న రత్నయ్య కుమార్తె ఉడతా అనూషను మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అభినందించారు.ఇటీవల విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో చేజర్లలోని లుంబిని విద్యాలయంలో చదువుతున్న ఉడతా అనూష 594 మార్కులు సాధించారు. దీంతో నెల్లూరులోని మేకపాటి నివాసంలో బుధవారం విద్యార్థినిని మాజీ ఎమ్మెల్యే మేకపాటి ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తులో అత్యుత్తమస్థాయికి చేరేందుకు విద్య ఒక్కటే మార్గమని కష్టపడి చదవాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆ విద్యార్థినిని ప్రోత్సహించారు.

# రాణీ అహిల్యాబాయి జయంతి



**ఆదిలాబాద్ మే 28 (వార్తాప్రభ).**సనాతన హిందూ ధర్మంలో మహిళలను నారీ శక్తిగా పూజించారని మఠాధిపతి యోగానంద సరస్వతి అన్నారు. అటువంటి చరిత్రను ప్రస్తుత తరం తెలుసుకోవడంతో పాటు భావి తరాలకు తెలియజేయాలన్నారు రాణి అహిల్యా బాయి జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆమె జీవిత చరిత్రపై ముద్రించిన పుస్తకాలను బీజేపీ నాయకురాలు జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ లో పంపిణీ చేశారు. రాణి అహిల్యా బాయి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు కార్యక్రమంలో నాయకులు అనిత ప్రపోల్వజే. తదితరులు పాల్గొన్నారు.



మహానాడు లో ఎన్టీఆర్ జన్మదిన మును పురస్కరించుకొని బి.జి. కృష్ణ యాదవ్ ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకు కు బ్లడ్ ఇస్తుండగా,శిబిరాన్ని పరిశీలిస్తున్న టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు మరియు రాష్ట్ర యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ జి నరసింహ యాదవ్, నాయకులు కృష్ణ యాదవ్, భువన్ కుమార్ రెడ్డి, ఆనంద్ యాదవ్ రామారావు, దినేష్, తేజ తదితరులు **వార్తా ప్రభ,కడప**

# తెలుగు ప్రజల హృదయాల్లో నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడు...

***బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు***



**కూకట్ పల్లి మే 28(వార్తాప్రభ):**తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన మహనీయుడు నందమూరి తారక రామారావు ప్రజల్లో చిరస్మరణీయుడనీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కొనియాడారు. నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన జయంతి వేడుకల్లో వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెచప్పుడు రాజకీయ, సినీ రంగాల్లో తనదైన ముద్ర వేసిన మహానుభావులు ఎన్టీఆర్ అని కొనియాడారు. ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత, సేవా దృక్పథం అందరికీ ఆదర్శంగా నిలుస్తాయి. ఎన్టీఆర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు



**చంద్రగిరి, మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగువారి ఘనతను ప్రపంచానికి చాటి చెప్పిన మహెూన్నతమైన వ్యక్తి డాక్టర్ నందమూరి తారక రామారావు అని చంద్రగిరి పట్టణ అధ్యక్షులు సక్కురి ధనుంజయ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించి చిత్ర పటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1923 మే 28న కృష్ణా జిల్లా నిమ్మకూరులో జన్మించిన ఎన్.టి.ఆర్ గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కళాశాలలో విద్యాభ్యాసించిన తర్వాత సబ్-రిజిస్ట్రార్ గా కొద్దికాలం పనిచేసి, తన నటనాభిరుచిని అనుసరించి సినిమా రంగంలోకి అడుగుపెట్టారు. 1949లో విడుదలైన మనదేశంచిత్రం ద్వారా తెరంగేట్రం చేసిన ఎన్.టి.ఆర్ ప్రపంచంలోనే తెలుగు వారికి గుర్తింపు తెచ్చేందుకు పాటు పడిన మహెూన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ ను గుర్తు చేసు కొవడం చాలా సంతోషంగా ఉందన్నారు. క్రమశిక్షణకు నిర్వచనంగా తెలుగువారి ఆత్మగౌరవానికి మారుపేరుగా మొండితనం ఇంటి పేరుగా తెలుగు భాష ప్రాణంగా ఒక వైపు సినీరంగంలోనూ మరోవైపు రాజకీయాల్లో చెరగని ముద్రవేసిన మహనీయుడు దివంగత నందమూరి తారకరామారావు. ఒక తెలుగు ముఖ్యమంత్రికి జరిగిన అవమానానికి ప్రతీకారంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం తొమ్మిది నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని మట్టికరిపించిన యోధుడు. దేశంలో ప్రతిపక్షాలన్నింటినీ ఏకం చేసిన ఘనుడు ఎన్టీఆర్. సినిమాహీరోగా, చిత్రదర్శకుడిగా, నిర్మాతగా విభిన్న రంగాల్లో రాణించిన మహామేధావి. తెలుగు ప్రజల గుండెల్లో అన్నగా చిరస్థాయిలో నిలిచిపోయిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్ల రవాణా ప్రక్రియను వేగవంతం చేయాలి

- ధాన్యం కొనుగోళ్లు,సేకరణ రవాణా పై జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన
- రైతులు అధైర్యపడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది
- ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా నిర్వహణపై నిమగ్నమై ఉండాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





**తొర్రూర్ మే 28 (వార్తా ప్రభ)**జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు,సేకరణ రవాణా పై కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు, రైతులు అధైర్యపడవదని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందనీ, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా నిర్వహణపై నిమగ్నమై ఉండాలని, ధాన్యం కొనుగోళ్ల రవాణా ప్రక్రియను వేగవంతం చేయాలని,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అన్నారు,బుధవారం ఆయన జిల్లాలోనీ మరిపెడ మండలం తండ ధర్మారం, పెద్ద వంగర మండలం పోచంపల్లి, గంట్లకుంట , చిట్యాల, తొర్రూరు మండలం మాటేడు గ్రామలలోని ధాన్యం కొనుగోలు, కేంద్రాలలో ధాన్యం సేకరణ, రవాణా తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు,ఈ సందర్భంగా ఆయన జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అయిన అందుకు అనుగుణంగా కేంద్రాల నిర్వహణ చేశామని, రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేయుటకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు, అదనపు కలెక్టర్, తాను స్వయంగా తిరగడం జరుగుతుందన్నారు,ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యం పక్కాగా సేకరించడం జరుగుతుందని ఎలాంటి ఆందోళనకు రైతులు గురి కావద్దని ఆయన సూచించారు,రానున్న ఒకటి రెండు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు,టార్పాలిన్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, వర్షం పడ్డప్పుడు ఎలా వ్యవహరించాలో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు,సివిల్ సప్లై, సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, హార్టికల్చర్ తదితర సంస్థల ఆధ్వర్యంలో నడిచే కొనుగోలు కేంద్రాలలో లక్ష్యానికి చెరువలో ఉన్నామని, రైతులు అనవసర వదంతులు నమ్మవద్దని కోరారు, ధాన్యం తరలింపుపై జాప్యం ఉన్నచోట సంబంధిత అధికారులతో ఆయన స్వయంగా మాట్లాడి వెంటనే ధాన్యాన్ని తరలించుటకు తగు ఆదేశాలు జారీ చేశారు, రైతులకు సంబంధించి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా వారి ఖాతాల్లో జమ అయ్యేవిధంగా సంబంధిత శాఖ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, చివరి దశలో ఉన్న ధాన్యం కొనుగోళ్లు, సేకరణ రవాణా తదితర అంశాలపై అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, కేంద్రాల నిర్వహకులు నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత మండలాల తహసీల్దారులు సంబంధిత శాఖ సిబ్బంది ఉన్నారు.

## మండల సమైఖ్య కార్యాలయం లో ఎన్ టీ ఆర్ జయంతి వేడుకలు



**పెనుగంచిప్రోలు, మే 28( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండల సమైఖ్య కార్యాలయం లో మండల సమైఖ్య అధ్యక్షురాలు కర్ల కోటేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగాఎన్. టీ.ఆర్. చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లులు అర్పించి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు కోటేశ్వరి మాట్లాడుతూ మహిళ కు ఆస్తి లో సమానహక్కు కల్పించి న గొప్ప వ్యక్తి ఎన్ టీ ఆర్ అని, స్త్రీ జాతి ఉనంత వరకు "అన్న " నందమూరి తారక రామారావు ను మర్చిపోరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యానిమీటర్లు, డ్వాక్రా మహిళలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆత్మ గౌరవమే ఆ మహనీయుడు



**చేజర్ల మే 28 (వార్తాప్రభ)** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డా..నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా చేజర్ల మండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనలతో చేజర్ల మండల టిడిపి అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా రావి పెంచల రెడ్డి పాల్గొని ముందుగా స్థానిక బస్టాండ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మ గౌరవమే నందమూరి తారక రామారావు అని ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు.అలాగే ఈ కార్యక్రమంలో చేజర్ల మండల టిడిపి సీనియర్ నాయకుడు రావి లక్ష్మీనరసారెడ్డి గొల్లపల్లి 24 ఎల్ దక్షిణ కాలువ అధ్యక్షులు ఉడతా హాజరత్తయ్య శ్రీధర్ మరియు టిడిపి మండల కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధులకు అన్న సంతర్పణ :



**రెడ్డిగూడెం మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి):** రెడ్డిగూడెం ఫ్రెండ్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో నిరుపేదలైన వారికి ప్రేమవిందు (అన్నసంతర్పణ) జరిగింది. ఏలూరు జిల్లా, చాట్రాయి మండలానికి చెందిన శీర్ణం చెన్నకేశవరెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల చే వృద్ధులకు, చిన్న పిల్లలకు రుచికరమైన ఆహారం అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ సలహాదారుడు లిప్రత్తిపాటి పాల్ఇమ్మానుయేలు, కార్యదర్శి సిహెచ్ హన్న, అధ్యక్షుడు విజయ్ పాల్గొన్నారు.

## స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

# అర్పించిన పలువురు నాయకులు



**కీసర, నాగారం, మే, 28:(వార్తా ప్రభ)**స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలో తెలుగుదేశం పార్టీ ఐదవ వార్డు కంటెస్టెంట్ కొండ సుజాత జంగారెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహనికి పూల మాలలు వేసి కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మరియు మాజీ కౌన్సిలర్స్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, అన్నంరాజు శ్రీనివాస్ కె. దయాకర్ రావు, మరియు ఆంజనేయులు, పి. వెంకటేశ్వరరావు, ఉదిష్ణ, శివాజీ శంకర్ గౌడ్, సుబ్బారావు, రమణ, రామయ్య, రమేష్, రవీందర్ రెడ్డి, నాగారం టీడీపీ ఎన్టీఆర్ అభిమానులు కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమం లో పార్టీలకు అతీతంగా తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

***-శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...***

**కూకట్ పల్లి,మే 28(వార్తాప్రభ):**వివేకానంద నగర్ కాలనీలో సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో శాసనసభ్యులు,పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు.కూకట్పల్లి డివిజన్ వివేకానంద నగర్ కాలనీలో ప్లాట్ నెం.131 నుండి గేట్ నెం.2 వరకు మరియు ఇతర బైలైన్స్ కు సంబంధించిన సిసి రోడ్ నిర్మాణంకు శంకుస్థాపన కార్యక్రమంలో శేరిలింగంపల్లి శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివేకానంద నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు వడ్డేపల్లి రాజేశ్వరరావు స్థానిక ప్రజలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొత్తం 45 లక్షల రూపాయల అంచనా వ్యయంతో రోడ్ నిర్మాణం జరగనుందనీ అధికారులు తెలిపారు.



# తెలుగుజాతి గుండె చప్పుడు స్వర్గీయ అన్న ఎన్టీఆర్ : టిడిపి నాయకులు

● గుడివాడ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అన్న ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు






**గుడివాడ,మే 28 (వార్తాప్రభ) :** గుడివాడ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ అన్న ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో నిర్వహించిన జయంతి వేడుకల్లో నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమమనేని బాబ్జి, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు తదితర నాయకులు పార్టీ శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి.. జయంతి కేక్ కట్ చేశారు. అనంతరం ర్యాలీగా ఎన్టీఆర్ స్టేడియం వద్దకు చేరుకున్న పార్టీ శ్రేణులు అక్కడ ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి జోహార్ ఎన్టీఆర్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ.. సినీ రంగంలో మకుటం లేని మహారాజుగా అగ్రస్థానంలో ఉండి కూడా తెలుగు ప్రజల కోసం రాజకీయ రంగ చేసిన ఎన్టీఆర్ అణగారిన వర్గాలకు రాజ్యాధికారం కనిపిస్తూ, దేశ రాజకీయాలను ఎంతగానో ప్రభావితం చేశారన్నారు. ఎన్టీఆర్ పాలన, పేద వర్గాల సంక్షేమానికి ఆయన చేసిన కృషి చిరస్థాయిగా తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయి ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నాయకత్వంలో గుడివాడ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సుకు తామంతా కృషి చేస్తున్నామని పార్టీ నాయకులు ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, గుత్తా చంటి, గుడివాడ జోన్స్, పెద్దు వీరభద్ర రావు, సొంటి రామకృష్ణ, షేక్ ఇబ్రహీం, గొర్ల శ్రీలక్ష్మి, గుండిమడ రాఘవేంద్రరావు, కంచర్ల సుధాకర్, పోలాసి ఉమా, అడుసుమిల్లి శ్రీనివాస్, యార్లగడ్డ సుధారాణి, మాదాల సునీత, కోలా నెహ్రూ, బ్రహ్మయ్య, సమ్మెట బ్రహ్మాజీ, బొంబాయి శ్రీను, గద్దం ప్రకాష్ దాస్, అద్దంకి కమల, రెడ్డి షణ్ముఖ, సయ్యద్ గఫార్, గొర్రెల పాండురంగారావు, పలువురు టిడిపి నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**గుడివాడ పురపాలక సంఘం నందు.. :** గుడివాడ పురపాలక సంఘం నందు బుధవారం మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు జయంతిని పురస్కరించుకొని పురపాలక సంఘ నందు గుడివాడ మునిసిపల్ కమీషనర్ సింహాద్రి మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ పి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఏసుబాబు మరియు ఇతర పురపాలక సంఘ సిబ్బంది అందరూ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారు తెలుగు జాతికి మరియు ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన కృషిని మరొకసారి స్మరించుకున్నారు.

# గుడివాడ ప్రజలకు ఎన్టీఆర్ స్టేడియం ఒక వరం..

● స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి ● ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో అట్టహసంగా జయంతి వేడుకలు.. ● ముగిసిన సమ్మర్ కోచింగ్ క్యాంపు, శిక్షణ పొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్స్ పంపిణి




**గుడివాడ,మే 28 (వార్తాప్రభ) :** బుధవారం అన్న నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి ఘనంగా పూలమాలలతో అలంకరించారు. అనంతరం స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాస రావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మరియు జీవిత సభ్యులు ఎన్.టి.ఆర్. విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించినారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ స్టేడియం నందు 26వ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగించారు. ఈ సందర్భంగా స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా 14 క్రీడాంశములలో కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ 28 రోజులే కాకుండ రెగ్యులర్ కూడా ఉచితంగా ఇక్కడ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నందమూరి తారక రామారావు ఎంతో ముందు చూపుతో ఈ స్టేడియంను నిర్మించడం గుడివాడ ప్రజలకు వరమన్నారు. ఈ స్టేడియంలో ఎంతోమంది క్రీడాకారులు శిక్షణ తీసుకోవడం అదేవిధంగా ఎంతోమంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచారు. కిలారపు రంగ ప్రసాద్ మాట్లాడుతూ గత 28 రోజులుగా నిర్వహిస్తున్న ఈ క్యాంప్లో 2000 అప్లికేషన్లు ఇవ్వగా 1400 మంది 3 క్యాంప్లో పాల్గొన్నారు. 14 క్రీడలలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లంకదాసరి ప్రసాద రావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మాగంటి వీరభద్రరావు లు మాట్లాడుతూ ఈరోజుల్లో చదువుకే ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నారు. క్రీడల వలన శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కూడా కలుగుతుంది. అప్పుడు చదువులో కూడా ముందుంటారు. మీ పిల్లలను రోజుకు ఒక గంట అయినా వారికి నచ్చిన గేమ్లో శిక్షణ ఇప్పించవలసినదిగా తల్లిదండ్రులను ఈ సందర్భంగా కోరారు. అనంతరం అతిధులు అందరూ శిక్షణ పొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేడియం ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు గుండిమడ వెంకట రాఘవేంద్ర రావు, స్టేడియం కమిటీ జీవిత సభ్యులు బొగ్గరపు తిరుపతయ్య, పర్వతనేని ఆనంద్, పిన్నమనేని సాంబశివ రావు, చింతా రఘుబాబు, పిన్నమనేని వెంకట రామయ్య, మేనేజరు యమ్. సత్యనారాయణ, సిబ్బంది, మరియు కోచెస్ తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి జయంతి వేడుకలలో పాల్గొన్న గరిమెళ్ళ



**విస్సన్నపేట,మే 28 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర గ్రామపంచాయతీ పరిధిలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను సీనియర్ టిడిపి నాయకులు గరిమెళ్ళ భాస్కరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అందరికీ కేక్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గరికపాటి రాంబాబు పగుట్ల రమేష్, దొడ్డ అన్న బాబు గరికపాటి మోహనరావు, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# మినీ లెదర్ పార్క్ నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి-బుల్ల రాజారావు

● డి ఆర్ వొ ను కలిసి వినతిపత్రం అందజేసిన ఆంధ్రప్రదేశ్ చర్మ కార సేవా సంఘం సభ్యులు




**జి.కొండూరు,మే 28 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండల లోని వెల్లటూరు గ్రామ పరిధిలో ప్రభుత్వం గుర్తించిన భూమిలో మినీ లెదర్ పార్క్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ చర్మ కార సేవా సంఘం అధ్యక్షుడు బుల్ల రాజారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం విజయవాడలో జిల్లా రెవిన్యూ అధికారి (డిఆర్వొ) యం.లక్ష్మి నరసింహం కలిసి వినతి పత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం అజయ్ పథకం కింద వెల్లటూరు గ్రామంలో లెదర్ పార్క్ నిర్మాణం కోసం రూ.5.30 కోట్ల నిధులు విడుదల చేసిందని ఈ నిధులు విజయవాడలోని ప్రముఖ బ్యాంకులో జమ అయినట్లు చర్మ కార సేవా సంఘం నాయకులు డిఆర్ఓ కు వివరించారు. మినీ లెదర్ పార్క్ నిర్మాణం పూర్తి అయితే దీనిని నిర్మించడం వలన ఎంతోమంది చర్మకార కుటుంబాలవారికి జీవనోపాధి కలుగుతుందని అన్నారు. మాజీ భారత ఉపప్రదాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 5 వ తేదీన ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లటూరులో లెదర్ పార్క్ నిర్మాణానికి అక్కడ శంకుస్థాపన చేశారని డి ఆర్ వొ కు లక్ష్మి నరసింహం కు చర్మ కార సంఘం నాయకులు గుర్తుచేశారు. అనంతరం డిఆర్ వొ కు మదర్ థెరిసా జ్ఞాపక ను బహుకరించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బట్టపర్తి రాజు , ఎస్సీ,ఎస్టీ ఎన్టీఆర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సందిపాము లిల్లెమ్మ, నరేంద్ర ,షా లెమ్ రాజు. శ్రీ కాశీమ్ పీరా, సందిపాము అబి,వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి వేడుకలు



**గుడివాడ,మే 28 (వార్తాప్రభ) :** పవిత్రమూర్తి అహల్యా భాయ్ పోల్కర్ 300వ జన్మదినోత్సవాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్నో ధార్మిక సంస్థలను నిర్మించి అప్పట్లోనే కొన్ని వేల కోట్ల రూపాయలు ధనాన్ని ప్రజాసేవ ఖర్చు పెట్టి ఆ రోజుల్లోనే వ్యవసాయానికి మౌలిక వసతులు కల్పించిన మహానేత శివ భక్తురాలు 12 ద్వాదశ జ్యోతిర్లింగాలను ఉన్న నిర్మించిన మహా త్యాగశీలి అహల్యాబాయ్ హెూల్కర్ అని మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూర్య లక్ష్మీనారాయణ (గాంధీ) కొనియాడారు. స్థానిక చిన్న శివాలయంలో వారి జయంతి సందర్భంగా పూజలు చేయించి మమతా శాంతి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగమూర్తులు చేసిన సేవలను కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని అలాంటి వారిని మనందరికీ తెలియజేసే భాగ్యం మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కల్పించారని ఇలాంటి ఎందరో త్యాగజనులు ఫలితం వలనే ఈరోజు మనందరం సుఖసంతోషాలతో ఉన్నామని కొనియాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్ మాట్లాడుతూ తెలుసుకుంటే ఎంతమంది దేశభక్తులను కాంగ్రెస్ పార్టీ విస్మరించటం బాధగా ఉందని అలాంటి మహానేతల కృషిని మనందరం కూడా రాబోయే తరాల వారికి తెలియజేయాలని తద్వారా దేశభక్తి అందరికీ పెంపొందే అవకాశం ఉందని కొనియాడారు. ఒకటో పట్టణ అధ్యక్షులు కోనేటి వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మరో పట్టణ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మట్టా ఝాన్సీ, పట్టణ మాజీ అధ్యక్షులు యర్రపోతు అర్జున్, పల్లపోతు మురళి, కొత్త కిరణ్ కుమార్, శ్రీనివాస్ తదితర భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొని దేశభక్తురాలు అహల్యబాయికి ఘన నివాళులర్పించారు.

# విశ్వవిఖ్యాతకు వైద్యరంగం జన్మదిన శుభాకాంక్షలు



**తిరుపతి,మే 28 (వార్తాప్రభ) :** తెలుగువారి ఘనతను ప్రపంచానికి చాటి చెప్పిన మహెూన్నతమైన వ్యక్తి డాక్టర్ నందమూరి తారక రామారావు అని ఎస్వీ వైద్య కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు 102 వ పుట్టిన రోజు వేడుక ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంతో ఘనంగా బుధవారము నిర్వహించి చిత్ర పటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించార. ప్రపంచంలోనే తెలుగు వారికి గుర్తింపు తెచ్చేందుకు పాటు పడిన మహెూన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ ను గుర్తు చేసు కొవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సినీనటుడు గా ఎంతో గుర్తింపు తెచ్చుకోవడం తో పాటు, ప్రజల సమస్యలు పై పోరాటం చేసిన మహెూన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్తి. రుపతిలోని మొట్టమొదటిసారిగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని నిర్మించి మహిళలకు విద్యాభ్యాసం, ఉన్నత విద్య ను అందించారు. పేద రోగులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలని ఒక మంచి ఉద్దేశంతో స్విమ్స్ ఆసుపత్రిని నిర్మించడం, పేద రోగులకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముందడుగు వేశారు. ఈ సందర్భంగా ఎస్వీ వైద్య కళాశాల వైద్యులు,వైద్య సిబ్బంది, ఆయన ఘనతను గురించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్, డాక్టర్ జయచంద్ర నాయుడు, ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ ఏఎస్ కిరీటి, డాక్టర్ ఎస్. సునీత, డాక్టర్ ఎన్. మాధవి లత, డాక్టర్ ఎస్. సుబ్బారావు, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ సెక్రటరీ ఏటుకూరి గిరిబాబు, కేసీ సుబ్రహ్మణ్యం, బాలరాజు నాయుడు, ఏపీ ఎన్జీవో అధ్యక్షులు తిరుపతి ఎస్ సురేష్ బాబు, బాలాజీ, ఎం శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ, తిరుపతి ఎస్ వి వైద్య కళాశాల నాయకులు గోవింద్, గోవర్ధన్ , మురళి, మరియు ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్ఓ.వీర కిరణ్ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచం కు చాటి చెప్పిన నాయకుడు ఎన్టీఆర్ - మాజీ ఎంపిపి వేగినేటి



**పెనుగంచిప్రోలు, మే 28 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగు వారి ఆరాధ్య దైవం" అన్న" నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలను పెనుగంచిప్రోలు గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత సినిమాలు సెంటర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే గ్రామంలోని పడమట, తూర్పు బజార్ హరిజనవాడ, వడ్డెర పల్లెలో ఎన్టీఆర్ విగ్రహాల కు పూల మాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి,వేగినేటి, గోపాలకృష్ణమూర్తి, మాట్లాడుతూ తెలుగు వారు ఎక్కడ వున్న వారు గర్వపడేలా ఎన్ టీ ఆర్ దేశ నలుమూలలు తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచం అంతా చాటి చెప్పిన నాయకుడు నందమూరి తారకారామారావు అన్ని తెలిపారు. కృషి,పట్టుదల, క్రమశిక్షణ అనే అయుధాలతో ఆయన ఎదిగిన తీరు అందరికి ఆదర్శం అని అన్నారు, పేదవాడి ఆకలి తీర్చిన వ్యక్తి ఎన్ టీ ఆర్ అని సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదం తో పేదవాడికి పట్టేడన్నం పెట్టాలన్న సంకల్పం తో కిల్లో బియ్యం 2రూపాయల పథకం తీసుకు వచ్చారని పేర్కొన్నారు, పేద ప్రజల సంక్షేమం కోసం కూడు, గూడు, గుడ్డ అనే మూడే మూడు విధానాలతో ముందుకు సాగారన్నారు,ఎన్ టీ ఆర్ కు మరణం లేదని, తెలుగు రాష్ట్ర ల లో ఎన్ టీ ఆర్ వల్లే రాజకీయ చైతన్యం వచ్చిందని అన్నారు, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయి గా నిలిసి పోయాయని గుర్తు చేశారు, మహిళ లకు ఆస్తి లో సమాన హక్కు కల్పించి న గొప్ప వ్యక్తి ఎన్ టీ ఆర్ అని అన్నారు. అన్న నందమూరి, తారక రామారావు, అడుగు జాడల్లో నడుస్తూ అభివృద్ధి సంక్షేమం తన రెండు కళ్లుగా భావించి రాష్ట్ర ము లో అందరికి సముచిత న్యాయం కల్పిస్తూ అభివృద్ధి పథంలో పరిపాలిస్తూన్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ను మనము అందరం ఆదర్శం గా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ కర్ల వెంకటనారాయణ, మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి, నీటి సంఘం అధ్యక్షులు నూతలపాటి కృష్ణ,, నల్లపునేని పూర్ణయ్య, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కర్ల కోటేశ్వరి,విశ్రాంత ఉపాధ్యాయులు ముండ్లపాటి ప్రసాద్ మాస్టర్, రిటైర్డ్ ఎస్ఐ ముళ్లపాటీ, ప్రభాకర్, బీసీ నాయకులు కొలిపాక బ్రహ్మం, యనమదల శ్రీనివాసరావు, ముళ్లపాటి రాము, జాల. శ్రీను, చిరంజీవి, రమేష్,తుంగ సెమీకపూర్ , ముండ్లపాటి రాము, కంచె పోగు,రవి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2025వ సంవత్సరానికి రెండోవ జత కార్నియాల సేకరణ




**గుడివాడ,మే 28 (వార్తాప్రభ) :** వాసవి క్లబ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి 9 గం॥లకు తుమ్మలపల్లి నాంచరయ్య (86సం॥) వృద్ధాప్యంతో మరణించగా విషయం తెలుసుకున్న క్లబ్ సభ్యుడు అయిన కొప్పురావూరి రవీంద్ర మరియు తక్షణ మాజీ అధ్యక్షుడు చిట్టూరి కృష్ణ మోహన్ వారి కుటుంబ సభ్యులకు నేత్ర దానం పై అవగాహన కల్పించి వారి అనుమతి తీసుకుని జిల్లా జాయింట్ సెక్రటరీ గాదె మోహన్ బాబుకి తెలియచేయగ వారు ఎల్ వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ కె.మహేష్ ద్వారా బుధవారం ఉదయం 6:00 గంటల కి కార్నియాల ను సేకరించారు. ఈ సందర్భంగా టెక్నీషియన్ మహేష్ మాట్లాడుతూ ఈ కార్నియాల ద్వారా మరో ఇరువురి జీవితాల్లో వెలుగు రాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గుడ్లవల్లేరు అధ్యక్షులు ఎం.జి.వి.వి. గుప్తా, కార్యదర్శి కొత్త వెంకట కుటుంబ రావు తదితరులు పాల్గొన్నారు.



గుడివాడ పట్టణంలో మెయిన్ రోడ్ లో గల శ్రీ రాజరాజేశ్వరి ఫ్రూట్స్ అధినేత దుబా రాజేష్ పుట్టినరోజు పురస్కరించుకొని, ఆయన మిత్ర బృందం గుడివాడ లోని అనాథ శరణాలయాలు, రైల్వే స్టేషన్ నందు వృద్ధులకు మరియు గుడివాడ ఏరియా హాస్పిటల్ రోగులకు పండ్లు, అల్పాహారం పంపిణీ చేశారు. గడిచిన 10 సంవత్సరాలుగా గుడివాడ పట్టణంలో పలుసేవా కార్యక్రమాలు ముఖ్యంగా పెద్ద వీధిలోని ఆంజనేయస్వామి గుడి అభివృద్ధి మరియు వేసవికాలంలో మజ్జిగ పంపిణి కేంద్రం వంటి కార్యక్రమాల్లో నిర్వహిస్తూ తనకి తోచిన సాయం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మూడెడ్ల శ్రీధర్, గుర్రం మురళి తదితరులు పాల్గొన్నారు.

–గుడివాడ,మే 28 (వార్తాప్రభ) :

# సచివాలయం ముందు ధర్నా




**పెనుగంచిప్రోలు,మే 28 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్లపాడు గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులు ధర్నాకు దిగారు. ఎన్.ఆర్.జై.యస్ ఫీల్డ్ స్టాఫ్ రమణ ఎటువంటి అక్రమాలు చేయలేదని, అందరం పనికి వెళ్లి పనిచేస్తేనే మా అకౌంట్ లో డబ్బులు పడ్డాయని, అతన్ని కొనసాగించాలని ధర్నాకు దిగారు. సమాచార హక్కు చట్టం కింద ఫిర్యాదు చేసిన వ్యక్తిని పిలిపించాలని గ్రామస్తులు అధికారులు తో వాగ్వివాదంకు దిగారు. పెనుగంచిప్రోలు పోలీస్ వారి సహకారంతో అధికారులను కారు ఎక్కించగా, కారు ని సైతం గ్రామస్తులు అడ్డుకున్నారు. పెనుగంచిప్రోలు ఎస్ఐ అర్జున్ రంగ ప్రవేశంతో గొడవ సద్దుమణిగింది.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి కార్యక్రమాలు..



**అవనిగడ్డ,మే 28 (వార్తాప్రభ) :** సమాజమే దేవాలయం -ప్రజలే దేవుళ్ళు అని అనేక పాలనా సంస్కరణలు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు , నేషనల్ ఫ్రంట్ చైర్మన్ ఎన్టీఆర్ 102వ జయంతి కార్యక్రమాలు అవనిగడ్డ నియోజకవర్గంలో గ్రామగ్రామాన ఘనంగా జరుపుకున్నారు. పార్టీ శ్రేణులు, కూటమి నేతలు, పలువురు అధికార అనధికార ప్రముఖులు ఎన్టీఆర్ విగ్రహాలకు , చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. చల్లపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద తహశీల్దార్ డి.వనజాక్షి, ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, వీఆర్వోలు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# గోడ పత్రిక ఆవిష్కరణ



**తిరువూరు,మే 28 (వార్తాప్రభ) :** సిపిఐ పార్టీ కార్యాలయంలో గోడపత్రిక ఆవిష్కరణ జూన్ మూడవ తేదీన మండల కార్యాలయాల వద్ద ధర్నాను విజయవంతం చేయాలని జూన్ మూడవ తేదీన మండల కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ బుధవారం నాడు తెలియజేశారు .ఈ సందర్భంగా సుంకర వీరభద్ర రావు భవన్ లో గోడ పత్రిక ఆవిష్కరణ గావించారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ,ఇళ్ల స్థలాలు వెంటనే అందజేయాలని ,ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, సూపర్ సిక్స్ హామీలు వెంటనే అమలు చేయాలని, దీనిపై జూన్ రెండో తేదీన నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాలపాటి ఉదయ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎస్కే సుభాని పాలకుర్తి సునీల్, పల్లపు మురళి, ఎస్కే హసన్, నాగూర్, యాకూబ్, ఎస్ కుమార్, కాంతారావు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాహన చోదకులకు మానసిక ప్రశాంతత అవసరం

● మానసిక ప్రశాంతతను ప్రసాదించే యోగాను ఆచరించాలి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ, మే 28 (వార్తాప్రభ) :** మానసిక ప్రశాంతత ద్వారానే ప్రమాద రహిత సురక్షితమైన ప్రయాణం చేయగలుగుతామని, మానసిక ప్రశాంతతను ప్రసాదించే యోగాసనాలకు వాహన చోదకులు కొంత సమయాన్ని కేటాయించాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. యోగాంధ్ర-2025 మాసోత్సవాల సందర్భంగా బుధవారం విజయవాడలోని బీఆర్‌టీఎస్ యోగాస్ట్రీట్ నందు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహన చోదకులకు నిర్వహించిన ప్రత్యేక యోగా శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. వాహన చోదకులతో కలిసి కలెక్టర్ యోగాసనాలను అభ్యసించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ముఖ్యంగా వాహన చోదకులకు మానసిక ప్రశాంతత అవసరమని, ఏమాత్రం ఒత్తిడికి లోనైనా ప్రమాదాలు బారినపడే అవకాశాలు ఉంటాయన్నారు. డ్రైవర్లు ప్రతిరోజూ ఎంతో కొంత సమయాన్ని యోగాసనాలకు కేటాయించాల్సిన అవసరముందన్నారు. డ్రైవర్లలో అవగాహన కల్పించేందుకు యోగాంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలో డ్రైవర్లకు యోగాసనాల శిక్షణ, అవగాహన కల్పిస్తున్నామని, తద్వారా ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులు.. ఇలా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేసేందుకే థీమ్ యోగాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, వీఎంసీ అడిషనల్ కమిషనర్ డి.చంద్రశేఖర్, ఆర్‌టీవోలు ఆర్.ప్రవీణ్, కె.వెంకటేశ్వరరావు, రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు ఎం.రాజుబాబు, రవాణాశాఖ కానిస్టేబుళ్ల సంఘం అధ్యక్షులు కె.భద్రాచలం (రాజా), ఆటో యూనియన్ నాయకులు, లారీ యూనియన్ నాయకులు, డ్రైవర్లు, రవాణాశాఖ అధికారులు, సిబ్బంది, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, మెడికల్ ఆఫీసర్ డా. వై.రత్న ప్రియదర్శిని, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, నగర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కు కేంద్ర ప్రభుత్వం "భారత రత్న" ప్రకటించాలి

-బెజవాడ బార్ అసోసియేషన్ లో ఎన్టీఆర్ కు ఘన నివాళి





**విజయవాడ,మే 28 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ అధినేత, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నట సార్వభౌములు కీర్తి శేషులు నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా ఎన్ టి ఆర్ కి బెజవాడ బార్ అసోసియేషన్ లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ కె బాషా గారు, బి బి ఎ ప్రధాన కార్యదర్శి కె వి రంగారావు, కోశాధికారి ఏం.సత్యనారాయణ, ఎ పి బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గొట్టిపాటి రామ కృష్ణ , సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామ కృష్ణ, ప్రముఖ న్యాయవాది నరహరశెట్టి నరసింహారావు, బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సంపర శ్రీనివాసరావు, పుప్పాల శ్రీనివాసరావు, పెనుమాల రాంబాబు మరియు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొని నివాళుల అర్పించారు. బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ కె బాషా మాట్లాడుతూ తెలుగుజాతి గౌరవాన్ని దేశ విదేశాలకు వ్యాపింపజేశారన్నారు. తెలుగు వారు ఉన్నారు అని ప్రపంచ దేశాలకు తెలియజెప్పారనీ, తెలుగింటి ఆడపడుచులకు ఆస్తి హక్కు కల్పించి స్త్రీ మూర్తులకు ఆసరాగా నిలబడి అందరి గుండెల్లో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఎ పి బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజయ్ కుమార్ మాట్లాడుతూ అన్నగారి పేరు ప్రఖ్యాతులు ను కీర్తించారు. రెండు రూపాయిల బియ్యం పథకం పెట్టీ పేదవారికి దేవుడయ్యాడు కొనియాడారు.ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గొట్టిపాటి రామ కృష్ణ మాట్లాడుతూ ఎన్ టి ఆర్ గొప్ప నటుడే కాదు గొప్ప నాయకుడు కూడా అన్నారు. "బెజవాడ బార్ అసోసియేషన్" అంటే ఆయనకు చాలా అభిమానమని, న్యాయవాదులను ఆయన బాగా గౌరవించేవారు అని, ఆయనకు "భారతరత్న" అవార్డు ఇవ్వాలని కోరారు.

# విజయవాడలో జరుగు మహాసభను జయప్రదం చేద్దాం



**కృత్తివెన్ను,మే 28 (వార్తాప్రభ) :** మండల వ్యవసాయ అధికారి బంటుమిల్లి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, బంటుమిల్లి తాలూకా వారి సర్వసభ్య సమావేశం నిర్వహించారు దీనిలో భాగంగా జూన్ 5వ తారీఖున రాష్ట్ర ఏ పి జి ఈ ఏ అధ్యక్షులు కామ్రేడ్ కేఆర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో విజయవాడలో జరుగు ఛలో విజయవాడ కార్యక్రమానికి సంఘ సభ్యులు అందరూ హాజరు కావాలని తెలియజేశారు. దీనిలో భాగంగా బంటుమిల్లి మండల పరిషత్ కార్యాలయమునకు మరియు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయమునకు వెళ్లి ఉద్యోగులను ఈ సమావేశానికి హాజరు కావలసిందిగా కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి అనే లక్ష్యంతో ఈ సమావేశం ఏర్పాటు చేయబడిందని, కావున బంటుమిల్లి పెడన కృత్తివెన్ను మండలం లోని ప్రభుత్వ ఉద్యోగస్తులందరూ ఈ సమావేశానికి పెద్ద ఎత్తున హాజరుకావాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ పి జి ఈ ఏ కృష్ణ యూనిట్ సంయుక్త కార్యదర్శి గంటా రామకృష్ణ ఏ పి జి ఈ ఏ బంటుమిల్లి తాలూకా అధ్యక్షులు డా న్ సుష్య%శీ%త్ అసోసియేట్ అధ్యక్షులు జి శివరామకృష్ణ ప్రధాన కార్యదర్శి రవికుమార్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మారబోయిన రవి యాదవ్ జన్మ దిన శుభాకాంక్షలు



**శేరిలింగంపల్లి,మే 28 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి డివిజన్ కాంటెస్ట్ డ్ కార్పొరేటర్ మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం జన్మదిన వేడుకల్లో పాల్గొని నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో చల్లగా సుఖ సంతోషాలతో జీవించి సమాజంలో బ్రతుకుతూ మంచి పేరు తెచ్చుకోవాలని భగవంతుని కోరుతూ "భేరి" రవిని ఆశీర్వదించారు,. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరిలింగంపల్లి యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి అందెల సత్యనారాయణ యాదవ్ , ఆర్కే సాయన్న, సత్యనారాయణ యాదవ్, అశోక్, ఆటో యూనియన్ కార్యదర్శి మరియు అభిమానులు, యువ నాయకులు, స్నేహితులు పాల్గొని రవి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహాపురుషుడు ఎన్టీఆర్

● సంక్షేమానికి కొత్తబాటలు వేసిన సంఘసంస్కర్త ● ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు ● పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి



**భీమవరం,మే 28 (వార్తాప్రభ) :** స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పిజిఆర్ యస్ సమావేశం మందిరంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. తొలుత యన్టీఆర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టరు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఏటా మే 28వ తేదీన మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని రాష్ట్ర వేడుకగా నిర్వహించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. ఎన్టీఆర్ దూరదృష్టితో కూడిన నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్‌పై చెరగని ముద్రవేశారన్నారు. తద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు నిలిచారన్నారు. భారతదేశ రాజకీయాలలో చెరగని శాశ్వత ముద్రవేశారని, తమిళనాడులో యంజిఆర్, ఆంధ్రప్రదేశ్ లో యన్టీఆర్ రాజకీయాలలో కొత్త బాటలు వేసి బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి వేశారన్నారు. బడుగు, బలహీనవర్గాల ఇబ్బందులు తొలగించేందుకు కరణాల వ్యవస్థను రద్దుచేసి విఆర్వో వ్యవస్థ తీసుకువచ్చారని, మండల వ్యవస్థ ద్వారా సంక్షేమం, అభివృద్ధి ప్రజల చెంతకు తీసుకువచ్చి, ప్రజలు మెచ్చుకునే స్థాయిలో సేవలు అందించారన్నారు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ నినాదంతో కిలో రూ.2 బియ్యం, నిరుపేదలకు ఇంటి నిర్మాణాలు, అతి చౌకగా జనతా వస్త్రాలు, పింఛన్లతో నిరుపేద వర్గాల ప్రజలకు మంచి లబ్ధిని చేకూర్చారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల ఆర్థిక స్వావలంబన అవసరమని భావించి ఆస్తి హక్కు తో పాటు రిజర్వేషన్లు కల్పించి రాజకీయాలు, విద్య, ఉపాధి, ఉద్యోగ, స్థానిక సంస్థలు, చట్టసభలలో సముచిత స్థానాలు అందుకునేలా చేశారన్నారు. మహిళలకు ప్రత్యేకంగా తిరుపతిలో పద్మావతి మహిళా యూనివర్సిటీ స్థాపించి విద్యకు పెద్దపీట వేశారని అన్నారు.

# ఎన్‌టీఆర్ కీర్తిప్రతిష్టలు అజరామరం..

● బృంద స్ఫూర్తితో ఎన్‌టీఆర్ (జిల్లా) కీర్తిని ఇనుమడింపజేద్దాం ● ఎన్‌టీఆర్ ఆశయాల స్ఫూర్తితో పేదలకు సేవలందిద్దాం ● స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు సమష్టిగా కృషిచేద్దాం ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ,మే 28 (వార్తాప్రభ) :** సాధారణ ఉద్యోగిగా కళామతల్లి ముద్దుబిడ్డగా పేద ప్రజల గుండె చప్పుడుగా క్రమశిక్షణతో జీవితాన్ని కొనసాగిస్తూ స్వర్గీయ నందమూరి తారకరామారావుగారు అందుకున్న కీర్తిప్రతిష్టలు అజరామరమని, ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని పేదలకు సేవలందించడం ద్వారా ఎన్‌టీఆర్ జిల్లాకు మరింత ఖ్యాతిని తీసుకొద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. పూర్వ ముఖ్యమంత్రివర్యులు, కళామతల్లి ముద్దుబిడ్డ స్వర్గీయ నందమూరి తారకరామారావుగారి జయంతిని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత ఎన్‌టీఆర్ జీవిత విశేషాలపై జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను కలెక్టర్ ప్రారంభించి అనంతరం కళాక్షేత్ర నాట్య అకాడమీ, భాగవతుల వెంకటరామ శర్మ శిష్యబృంద సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు జాతి గర్వపడే విధంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు అమలుచేసి విప్లవాత్మక పరిపాలనా సంస్కరణలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టాలనే లక్ష్యంతో రూ. 2కే కిలోబియ్యం పథకంతో పాటు మండల విధానం ద్వారా పరిపాలనను ప్రజలకు చేరువచేయాలనే ఉద్దేశంతో సాహసోపేత నిర్ణయాలను తీసుకున్న మహోన్నత వ్యక్తి ఎన్‌టీఆర్ అని కొనియాడారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఎన్టీఆర్ ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి కళారంగంలో ప్రవేశించారన్నారు. నవరస నటనా చాతుర్యంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ నటనకే వన్నె తెచ్చారన్నారు. దివిసీమ ఉప్పెన రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టినప్పుడు ప్రజలను ఆదుకునేందుకు సామాజిక స్పృహ కలిగిన కళాకారుడిగా జోలు పట్టి విరాళాలు సేకరించి బాధితులకు అండగా నిలిచారన్నారు. రాజకీయ నాయకుడిగా రంగప్రవేశం చేసి అతి తక్కువ సమయంలోనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజా కేంద్రీకృత పరిపాలన సాగించారన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లుగా భావించి పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటికీ చిరస్థాయిగా కొనసాగుతున్నాయన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్‌టీఆర్ చూపిన మార్గంలో పరిపాలన అందిస్తూ స్వర్ణాంధ్ర సాధనకు కృషిచేస్తున్నారన్నారు. ఎన్‌టీఆర్ స్ఫూర్తితో ప్రతిఒక్కరూ రాష్ట్రాభివృద్ధికి పునరంకితమై, పేదరికం లేని సమాజం కోసం పాటుపడాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.

**తెలుగు జాతి ఖ్యాతికి ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చిన మహనీయుడు:** తెలుగుజాతి ఖ్యాతికి ప్రపంచ స్థాయిలో గుర్తించి తెచ్చిన మహనీయుడు స్వర్గీయ ఎన్‌టీఆర్ అని నాట్యాచార్యులు భాగవతుల వెంకటరామ శర్మ అన్నారు. ఎన్‌టీఆర్ ఆశయాల స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి అన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఎన్‌టీఆర్ గారి జీవితంలోని కీలక ఘట్టాలను వివరించారు. కార్యక్రంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, పర్యవేక్షకులు ఎం.దుర్గాప్రసాద్, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనారావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, మీడియా సమన్వయకర్త వీవీ ప్రసాద్, డీఈవో యూవీ సుబ్బారావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఎర్త్ హీరోస్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ భస్సీ, డిప్యూటీ డైరెక్టర్ చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యం తో ఉన్న వై ఎస్ ఆర్ కార్యకర్తలకు వైసిపి నేత వేల్పుల పరామర్శ



**పెనుగంచిప్రోలు, మే 28 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం శివాపురం గ్రామంలో పలువురు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ వారిని పరామర్శించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ నెడ్ క్యాప్ కార్పొరేషన్ ఛైర్మెన్ వేల్పుల రవికుమార్ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షుడు వట్టేం మనోహర్ లు ఆర్థిక సహాయం అందజేశారు. పెనుగంచిప్రోలు మండలం శివాపురం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త తిరుపతమ్మ తల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ కురువేళ్ల రాయప్ప ఇటివల అనారోగ్య కారణంగా హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సంగతి తెలిసి వారిని పరామర్శించారు.తుమ్మల మల్లయ్య అనారోగ్య కారణంగా చనిపోయిన సంగతి తెలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.తుమ్మల గోపి అనారోగ్యంగా ఉన్న సంగతి తెలిసి వారిని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు.మాజీ ఎంపిటిసి సభ్యులు మాడుగుల శ్రీనివాసరావు అనారోగ్యంగా ఉన్నారని తెలిసి వారిని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త తుమ్మలు విశ్వనాథం అనారోగ్యంగా ఉన్నారని తెలిసి వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి శీలం మంగారావు, జగ్గయ్యపేట పట్టణ ఉపాధ్యక్షులు దివ్వెల రామారావు, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, గ్రామ మాజీ సర్పంచ్ లగడపాటి మోహన్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు లగడపాటి జనార్దన్ రావు, ఏలూరు శ్రీనివాసరావు, ఏలూరు వెంకటరమణ,లగడపాటి కృష్ణారావు, తుమ్మల రామారావు, దైద వినోద్ కుమార్,కొనకంచి చిరంజీవి, తుమ్మల తమ్మీ, దైద కృష్ణ, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయోడిన్ పై అవగాహన కోసం "ఐటీసీ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా" నిర్వహణ





**నెల్లూరు,మే 28 (వార్తాప్రభ) :** ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డవలప్మెంట్ సహకారంతో ఐటిసి లిమిటెడ్ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాంను విజయవంతంగా ముగించింది. ఈ సందర్భంగా ఐటీసీ లిమిటెడ్ న్యూట్రిషన్ సైన్సెస్ లీడ్ డాక్టర్. అగాథ బెట్సీ, ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డవలప్ మెంట్ డైరెక్టర్ డాక్టర్. శంతను శర్మ మాట్లాడుతూ అక్టోబర్ 2024లో ప్రారంభించబడిన ఈ కార్యక్రమం అయోడిన్ లోపం వలన కలిగే వ్యాధుల (ఐడీడీ)పై చైతన్యం కలిగించే లక్ష్యాన్ని కలిగి ఉందన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణాల్లోని 30 జిల్లాల్లో ఆరోగ్యకరమైన ఆహారపు పద్ధతులను గురించి ప్రచారం చేస్తోందన్నారు. కేవలం ఏడు నెలల స్వల్ప కాలంలో, కార్యక్రమం తన ప్రారంభపు లక్ష్యాన్ని అధిగమించిందని, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, యుక్త వయస్సు బాలికలు మరియు బాలురు సహా 7.5 లక్షల ప్రజల పై వినూత్నమైన మరియు పెద్ద ఎత్తున ప్రభావవంతమైన పద్ధతుల ద్వారా సానుకూలంగా ప్రభావం చూపించిందన్నారు. అయోడిన్ లోపం వలన కలిగే వ్యాధులు, అయోడిన్ ప్రయోజనాలు, ఇతర కీలకమైన సూక్ష్మ పోషకాలు, సమగ్రమైన పౌష్టికాహారం మరియు ఆరోగ్యకరమైన ఆహారపు పద్ధతుల గురించి విస్తృతంగా చైతన్యం కలిగించడానికి ఐటీసీ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం రూపొందించబడిందన్నారు. దీనిని అమలు చేయడంలో భాగంగా శాశ్వతంగా ప్రవర్తనలో మార్పు కలగడం మరియు ఆరోగ్య ఫలితాల గురించి సమాజాలు బాధ్యతవహించడం నిర్ధారించడానికి ఈ కార్యక్రమం సమాజంలో అవగాహన కలిగించడం, సాంస్కృతికపరమైన జోక్యాలు, సాంకేతిక ఆవిష్కరణ మరియు సామర్థ్య రూపకల్పనల మిశ్రమంతో దృఢంగా, పలు రకాల విధానాలతో రూపొందించబడిందన్నారు. పాఠశాలల్లో 48 స్మార్ట్ బోర్డ్స్ ఏర్పాటు చేయడంతో పాటు 42 వాల్ పెయింటింగ్స్, విద్యార్థులతో కూడిన 67 పాఠశాల అవగాహన సమావేశాలు నిర్వహించబడ్డాయని, పోషకాహారం పై డిజిటల్ అభ్యాసనలు ప్రారంభించబడ్డాయన్నారు. 33 సమావేశాల్లో 5,462 మంది ఫ్రంట్ లైన్ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వబడింది అన్నారు. అయోడిన్ మరియు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం గురించి ముందస్తుగా రికార్డ్ చేసిన ఆడియో సందేశాలు 48,000 మందిలో వ్యాప్తి చేయబడగా, షార్ట్ టెక్స్ట్ మెసేజ్లు 39,000 మందికి పైగా ప్రజలకు పంపించబడ్డాయని చెప్పారు.

# వాడవాడలా ఎన్టీఆర్ జయంతి వేడుకలు





**హనుమాన్ జంక్షన్,మే 28 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని కాకాని కళ్యాణ మండపం నందు గల నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద 102 వ జయంతి సందర్భంగా చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో పూల దండలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ ఫీడ్ కమిటీ సభ్యులు పిన్నమనేని లక్ష్మీప్రసాద్ , బాపులపాడు మిల్క్ సొసైటీ అధ్య క్షుడు కొల్లి వెంకట్రావ్,కానుమోలు సంఘ అధ్యక్షులు మరీదు సూర్య ప్రకాశరావు , కె.సీతారామపురం సంఘ అధ్యక్షులు ఎనికేపల్లి వెంకట నారాయణ ,రేమల్లే సంఘ అధ్యక్షులు యనమదల బాపయ్య ,కోడూ రుపాడు సంఘ అధ్యక్షులు కళ్ళే వెంకటేశ్వరరావు , పలువురు నాయకు లు , పాత్రికేయ మిత్రులు , మేనేజర్ మాగంటి హరిబాబు ,సూపర్ వైజర్లు పాల్గొన్నారు . కాగా విజయవాడ రోడ్ లోని మూలకొట్టు సెంటర్ వద్ద మేడేపూడి రామమోహన్ రావు, వీరమాచినేని బుజ్జి ఆధ్వ ర్యంలో ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వీరమాచినేని సత్యప్రసాద్ కేక్ కట్ చేశారు. వీరమాచినేని బుజ్జి తెలుగు దేశం పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు అట్లూరి శ్రీనివాస్, గార్లపాటి రాజేశ్వరరావు,యార్లగడ్డ సత్యన్నారాయణ, కొమ్మిరిశెట్టి కుమార్ , పర్వతనేని నాగేశ్వరరావు, మొవ్వా రామారావు, వడ్లమూడి ఆంజనేయులు, చెరుకూరి రాము తమిరి రమేష్, కడగల శ్రీనివాసరావు,చలసాని శ్రీనివాసరావు, తాడిశెట్టి శ్రీనివాసరావు , వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కాగా వేలేరు గ్రామంలో వేములపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కాకులపాడు గ్రామంలో జాస్తి భూపతి ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188